మనం
మహబూబ్‌నగర్
వనపర్తి - గద్వాల్ - నాగర్‌కర్నూల్
బుధవారం | 3 | జనవరి | 2018 | పేజీలు : 16

భూసేకరణ యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

- మార్చి 31వరకు పూర్తి చేయాలి
- అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలి
- నిర్ధేశించిన సమయంలోనే భూసేకరణను పూర్తి చేయాలి
- మహబూబ్‌నగర్ కలెక్టర్ రొనాల్డ్‌రోస్



అధికారులతో చర్చిస్తున్న మహబూబ్‌నగర్ కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ మనం ప్రతనిధి, జనవరి 2, మనం న్యూస్ః

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన ప్రాజెక్టుల నిర్మాణాలకు సంబంధించి భూసేకరణ యుద్ధప్రాతిపదికన చేపట్టాలని మార్చి 31వరకు పూర్తి చేయాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎస్.కే. జోషి, ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్‌తో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్సు నిర్వహించారు. మంగళవారం హైదరాబాద్‌లోని జీఎడి వీడియో కాన్ఫిరెన్సు హాల్ నుండి వివిధ జిల్లా కలెక్టర్లతో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అనుకున్న సమయానికి ప్రాజెక్టుల నిర్మాణం ఎట్టి పరిస్థితులలో నిర్మించాలని దిశనిర్దేశం చేసినందున సంబంధిత జిల్లా కలెక్టర్లు, భూసేకరణ అధికారలు తగిన ప్రణాళికలు తయారు చేసుకొని మీ జిల్లాల పరిధిలో నిర్మిస్తున్న నూతన ప్రాజెక్టులకు భూసేకరణ చేయాల్సిన అవసరం ఎంతైన ఉందని దానికి కావలసిన నిధులు విడుదల చేయడానికి ఆస్కారం ఉంటుందని అప్పుడే పనులు అనుకున్న సమయానికి పూర్తయ్యే విధంగా చూడాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ మాట్లాడుతూ జిల్లాలో కర్వేన, ఉదండాపూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు క్రింద భూములు కోరతతో వారితో ఏమి మాట్లాడలేకపోతున్నామని, ప్రస్తుత అవసరాలకు కనీసం 6కోట్ల రూపాయల నిధులు మంజూరుచేయాలని, చేస్తే పనులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా పనులు సాఫీగా జరుగుతాయని ఆయన అన్నారు. మీరు ఇచ్చిన

మిగతా 2లో

24/7 సాగుకు విద్యుత్ సరఫరా

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పెద్దమందడి,జనవరి2,మనంన్యూస్:



గ్రామంలో మార్నింగ్ వాక్ చేస్తున్న సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

పంటలు పండించే రైతుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మొజర్ల గ్రామంలో మంగళవారం తెల్లవారుజామున గ్రామంలో మార్నింగ్ వాక్ నిర్వహిస్తూ గ్రామంలో పర్యటిస్తూ ఇంటింటికి గల్లీ గల్లీకి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతి ఆవరణలో ఆయన రైతులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు కరెంటు వాడుకునేందుకు 24గంటలు జనవరి 1 నుండి కరెంటు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన పద్దతులను అనుసరించి వ్యవసాయ అధికారుల సూచనల మేరకే పంటలను సాగు చేసి అధిక దిగుబడులు రైతులు సాధించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు, చేతి వృత్తులకు, చేనేతలకు సబ్సిడి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వచ్చే సీజన్‌లో రైతుకు ఎకరాకు రూ.4వేలు

మిగతా 2లో

హోంమంత్రి నాయిని చేతుల మీదుగా అవార్డు ప్రదానం



మంత్రి నాయినీ చేతుల మీదిగా అవార్డులను అందుకుంటున్న దృశ్యం

మఖ్తల్ జనవరి 2,మనం న్యూస్ః షాద్‌నగర్‌లో జరిగిన స్టేట్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌లో మఖ్తల్ పట్టణానికి చెందిన కేరళ స్కూల్ విద్యార్థులు సత్తాచాటడంతో పాటు మెడల్స్‌ను హోంమంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు

మిగతా 2లో

ప్రాజెక్టుల భూసేకరణకు రూ.330కోట్లు కావాలి

నాగర్‌కర్నూల్ కలెక్టర్ శ్రీదర్

నాగర్‌కర్నూల్ మనంప్రతినిధి, జనవరి 2, మనంన్యూస్:



వీడియో కాన్ఫిరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీదర్

మార్చి చివరి నాటికి ప్రాజెక్టుల కొరకు రూ. 330 కోట్లు అవసరమని జిల్లా కలెక్టర్ ఇ.శ్రీధర్ తెలిపారు.మంగళవారం రాష్ట్ర నీటిపారుదల కమీషనర్,ప్రత్యేక ప్రభుత్వ కార్యదర్శి ఎస్‌కె జోషి జిల్లా కలెక్టర్‌తో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల భూసేకరణ ఆర్థిక సంవత్సరం చివరి వరకు ఎంత బడ్జెట్ కావాలో వివరాలు అడిగి

మిగతా 2లో

నేరాల అదుపులో.. జిల్లా పోలీసుల విజయం

వివరాలు 2 లో



కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్పీ, జెసి, జిల్లా, మండల అధికారులు

పట్టుదలతో పని చేసి.. జిల్లాను అభివృద్ధి చేయాలి

జిల్లా అధికారులకు కలెక్టర్ రజత్ కుమార్ సైనీ సూచన

గద్వాల, మనం ప్రతినిధి, జనవరి 2, మనం. న్యూస్ :

కొత్తగా ఏర్పడిన జోగుళాంబ గద్వాల జిల్లాలో ఇప్పటి వరకు జిల్లా అధికారులందరూ బాగా పని చేశారని కలెక్టర్ రజత్ కుమార్ సైనీ జిల్లా అధికారులను అభినందించారు. నూతన సంవత్సరం తొలి వర్కింగ్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ ఎస్.ఎం. విజయ్ కుమార్‌తో

మిగతా 2లో



రైతులతో మాట్లాడుతున్న సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

24/7 సాగుకు విద్యుత్ సరఫరా

(మొదటి పేజీ తరువాయి)..

అందించడం జరుగుతుందన్నారు. కానాయపల్లి శంకరసముద్రం నుండి కుడి కాల్వ ద్వారా కరెంటు మోటార్ల ద్వారా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. మొజర్ల, మద్దిగట్ల గ్రామాలలోని చెరువుల్లోకి వచ్చే సాగునీరు ద్వారా 200 ఎకరాల భూమి సాగులోకి వస్తుందన్నారు. అనంతరం గ్రామస్తులందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నిరంజన్‌రెడ్డిని గ్రామస్తులు ఘన స్వాగతం పలికి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త జగదీశ్వర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు మెగారెడ్డి, జడ్పీటీసీ వేణుగోపాలకృష్ణ, ఎంపీపీ దయాకర్, సింగిల్‌విండోఅధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెటింగ్ ఉపాధ్యక్షులు కుమార్‌యాదవ్, ఎంపీటీసీ సత్యారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూసేకరణ యుద్ధప్రాతిపదికన చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)..

మార్చి 31వ తేది గడువులోగా జిల్లాకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయుటకు ముందుంటామని నిధులు విడుదల అందుబాటులోకి వచ్చినట్లయితే పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడానికి ముందుంటామని ఆయన అన్నారు. తమరు ఇచ్చిన ఆదేశాలు తూచతప్పకుండా పాటించి లక్ష్యాన్ని చేరుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రంగారెడ్డి, ఈ ఈ విష్ణువర్ధన్‌రెడ్డి,ఈఈ మురళీకృష్ణ, డిఈ దేవన్న, డిఈ రవీందర్‌కిషన్, డిఈ విజయేందర్‌రెడ్డి,డిఈ మధు, జేఈ బాలకృష్ణ, జేఈ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశించిన సమయంలోనే భూసేకరణను పూర్తి చేయాలి: కలెక్టర్

జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డి. రోనాల్డ్‌రోస్ సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో ప్రతి మంగళవారం నిర్వహించే ప్రాజెక్టుల భూసేకరణ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే167, ఐటి పార్క్, నూతన కలెక్టరేట్ భవనం కొరకు స్థల సేకరణ సత్వరమే పూర్తి చేయాలని, రోడ్డు విస్తరణలో మహబూబ్‌నగర్,నారాయణపేట రోడ్డు విస్తరణ కొరకు 93ఎకరాల 84 గుంటలు పాంపీ పబ్లికేషన్ ఎంత వరకు అయ్యిందని అడిగి తెలుసుకున్నారు. బైపాస్ రోడ్డుకు భూసేకరణ ఇండ్లు, గోదాములు పెండింగ్‌లో ఉన్న గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. నూతన కలెక్టరేట్‌కు సంబంధించి భూమి యజమానులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని, పనులకు ఆటంకాలు కలగకుండా చూడాలని, ప్రాజెక్టుల క్రింద భూములు కోల్పోయిన రైతులకు డబ్బుల చెల్లింపులు కొంత ఆలస్యం అయినా త్వరలోనే చెల్లింపులు రైతులకు అందించడంలో ముందుకు పోతామని, ఈ విషయాన్ని రాష్ట్ర అధికారులకు నివేదించడం జరిగిందని,త్వరలోనే నిధులు అందుబాటులోకి వస్తాయని,రైతులకు ఇవ్వవలసిన బకాయిలను వెంటనే అందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట్ సబ్‌కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఆర్‌డీవో లక్ష్మీనారాయణ, సర్వే ల్యాండ్ అధికారి శ్యాంసుందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హోంమంత్రి నాయిని చేతుల మీదుగా అవార్డు ప్రదానం

(మొదటి పేజీ తరువాయి)..

కరస్పాండెంట్ మీరా రాబిన్స్ తెలిపారు. మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేరళ స్కూల్‌కు చెందిన విద్యార్థి ధనుశ్రీ వంద మీటర్ల పరుగు పందెంలో గోల్డ్‌మెడల్ అందుకోగా, శివశంకర్ సిల్వర్ మెడల్, షాట్‌పుట్‌లో గాయత్రి, ఆంజనేయులు ద్వితీయ స్థానంలో నిలిచి హోంమంత్రి చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో పీఈటీ సందీప్, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేరాల అదుపులో..

జిల్లా పోలీసుల విజయం

- 2018లో ప్రజలకు అండగా ఉండాలి
- యువత చెడు అలవాట్లు వీడాలి
- విలేకరుల సమావేశంలో గద్వాల ఎస్పీ విజయ్ కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ విజయ్ కుమార్

గద్వాల, మనం ప్రతినిధి, జనవరి 2, మనం. న్యూస్ : జోగుళాంబ గద్వాల జిల్లాలో 2017లో నేరాలను అదుపు చేయడంలో పోలీసులు విజయం సాధించారని జిల్లా ఎస్పీ ఎస్. ఎం. విజయ్ కుమార్ పేర్కొన్నారు. 2017లో నేరాలపై పోలీసు శాఖ సాధించిన పురోగతిని మంగళవారం విలేకరుల సమావేశంలో వివరించారు. జిల్లా పోలీసుల పని తీరు అద్భుతంగా ఉందని, 2018లోనూ ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. పోలీసు శాఖకు సహకరించిన జిల్లా జర్నలిస్టులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజంలో మార్పు కోసం పని చేయాలని సూచించారు. ప్రజలపై ఆధిపత్యం చేసి భయభ్రాంతులకు గురి చేసే వారు ఎంతటి వారైనా జైలు ఊసులు లెక్కపెట్టించక తప్పదనీ ఎస్పీ విజయ్ కుమార్ హెచ్చరించారు. గతేడాది జిల్లాలో పోలీసు పని తీరు అద్భుతంగా ఉందని, ప్రజలు కూడా స్వతంత్ర నిర్ణయం తీసుకొని నేరుగా అధికారులను ఆశ్రయించి లబ్ధి పొందారని తెలిపారు. ఎఫ్ఐఆర్‌లు పెరిగాయి కానీ నేరాలు తగ్గాయని నేర పరిశోధనలో సీసీ టీవీల పాత్ర కీలకంగా మారిందన్నారు. ఇసుక, కల్తీకల్లు, ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ పాసు పుస్తకాలు, బెల్టు షాపులు, గుట్కాలు, ఎస్సీ, ఎస్టీ, నకిలీ పత్తి విత్తనాలు, మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదంతో కేసులు నమోదు చేశామన్నారు. నేరాలు పాతవే అయినా... 2017లో వెలుగులోకి వచ్చాయని, పోలీసు శాఖ అదే తీరులో నేరాలకు పాల్పడిన వారిని జైలుకు పంపిందని గుర్తు చేశారు. ముఖ్యంగా యువత క్రికెట్ బెట్టింగ్ మోజులో జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. 2017లో బెట్టింగ్ నిర్వహించిన 24 మందిని జైలుకు పంపామని, ఇప్పటికీ బెట్టింగ్ నిర్వహించిన వారి సమాచారం ఉందని, త్వరలో వారిని జైలుకు పంపుతామని హెచ్చరించారు. పేకాట ఆడేవారిని గతేడాది 364 మందిని అరెస్టు చేశామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 1958 మందిపై కేసులు నమోదు అయినట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే జైలుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. జిల్లాలో అక్షరాస్యత శాతం తగ్గిందని, 2017లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో 234 మంది బాల కార్మికులకు కౌన్సిలింగ్ ఇచ్చి పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. షీటీం ద్వారా 68 మంది యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చామని తెలిపారు. 2018లో నేర రహిత జిల్లాగా జోగులాంబ గద్వాల జిల్లాకు పేరు తీసుకురావడానికి పోలీసు శాఖ పని చేయాలని కోరారు. పోలీసు శాఖలో కూడా ప్రజలకు ఇబ్బందులు ఉంటే నేరుగా నన్ను సంప్రదించవచ్చని అన్నారు. జర్నలిస్టులు సహకరించి నేర రహిత జిల్లాకు బాటలు వేయాలని ఎస్పీ విజయ్ కుమార్ కోరారు. విలేకరుల సమావేశంలో ఏఎస్పీ భాస్కర్ ఉన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహిద్దాం : శ్రీదేవి

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 2, మనం న్యూస్ః మహిళా హక్కులే మానవ హక్కులనే నినదించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని ప్రతి పల్లెలో ఘనంగా నిర్వహించాలని చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ శ్రీదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సావిత్రిబాయి, మహారాష్ట్ర సతారా జిల్లాలో నాయగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 2న జన్మించారు.1840జ్యోతిరావుపూలేతో బాల్య వివాహం చేసుకున్నారన్నారు. మహిళలకు విద్యాహక్కుగాని,ఆస్తి హక్కుగాని ఉండేవికావు. స్త్రీలపై చాలా అరాచకంగా నిర్లక్ష్యంగా వ్యవహరించే హిందూ బ్రాహ్మణవాద సమాజం ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోనాలంటే స్త్రీ నిరక్షరాస్యత పోగొట్టి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చాలని,స్త్రీలలో చైతన్యం ద్వారానే తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కొంటారని నమ్మిన జ్యోతిరావుపూలే మొదట తన భార్యనే విద్యావంతురాల్ని చేశాడన్నారు.మతపరమైన బానిసత్వం నుండి స్వేచ్ఛ కల్పించడం కోసం1873 లో సత్యశోధన సమాజ్ స్థాపించారు.పూలే దంపతులు వారి జీవితకాలంలో మొత్తం 54పాఠశాలలు ప్రారంభించారు.మహిళల విద్య కొరకు,వారి హక్కుల కొరకు చివరి శ్వాస వరకు పోరాడిన విప్లవ మూర్తి సావిత్రిబాయి పూలే జయంతిని రేపు బాలికల జూనియర్ కళాశాలలో జరుపుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

పట్టుదలతో పని చేసి..

జిల్లాను అభివృద్ధి పథంలో నిలపాలి


(మొదటి పేజీ తరువాయి)..

కలిసి తన చాంబరులో తనను కలవడానికి వచ్చిన జిల్లా అధికారులు, మండలాల అధికారుల నుండి పుష్పగుచ్చాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2017లో జిల్లా అధికారులు, మండల అధికారులు వారి సిబ్బంది అందరూ బాగా పని చేశారని, దీనిని ఇదే విధంగా కొనసాగిస్తూ.. 2018లో మరింత పట్టుదలతో పని చేసి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడపాలని కలెక్టర్ అధికారులను కోరుతూ.. అధికారులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత, డిఆర్వో వేణుగోపాల్, డిఆర్‌డిఎ పీడీ అనంతరెడ్డి, జిల్లా అధికారులు, మండల తహసీల్దారులు, ఎంపిడిఓలు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రాజెక్టుల భూసేకరణకు రూ. 330కోట్లు కావాలి

(మొదటి పేజీ తరువాయి)..

తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ అందుకు సమాధానమిస్తూ జిల్లాలో ప్రాజెక్టుల భూసేకరణకై ఇప్పటి వరకు రూ.126.18కోట్లు విడుదల చేశారని వెల్లడించారు. ఇందులో ఇప్పటి వరకు రూ. 125.86కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసే మార్చి చివరికల్లా కొనసాగుతున్న భూసేకరణకు రూ.330.52 కోట్లు అవసరమని తెలిపారు. ఇందులో ఎంజికెఎల్ఐ, పిఆర్ఎల్ఐ భీమా, డిండి బ్యాలెన్సింగ్, ఎత్తిపోతల ప్రాజెక్టులు ఉన్నాయన్నారు. ముఖ్యంగా పిఆర్ఎల్ఐ ప్రాజెక్టుకు రూ.133.83 కోట్లు అవసరమని తెలిపారు. ఇందులో ఇప్పటికే రూ. 6.0 కోట్లకు అవార్డు పాసు చేయడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ సురేందర్‌కరణ్, ఆర్డీఓ శ్రీనివాసులు, ఎస్‌డిసి శ్రీరాములు, నీటి పారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫిరెన్స్‌ద్వారా మాట్లాడుతున్న ప్రత్యేక ప్రభుత్వ కార్యదర్శి ఎస్‌కె జోషి

దొంగల బీభత్సం భయభ్రాంతుల్లో పట్టణ ప్రజలు

కొత్తకోట, జనవరి2, మనం న్యూస్: మండల కేంద్రంలో రాఘవేంద్ర కాలనీలో సోమవారం అర్ధ రాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. ఏడు ఇళ్లలో దోపిడికి ప్రయత్నించగా రెండు ఇళ్ళలో బంగారుతో పాటు క్యాష్‌ను దోచుకెళ్ళారు. ఎస్ఐ రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్న కొమ్ము నాగరాజు ఇంట్లో రెండు తులాల బంగారు నల్లపుసల దండ రెండు జతల చెవికమ్మలు అరతొలం పదివేల రూపాయలు దోచుకెళ్ళారు. ఎమ్‌డి పాష ఇంట్లో నాలుగు వేలు రెండు జతల కమ్మలు తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. కుంటుంబ సభ్యులు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ రావు తెలిపారు.

నూతనంగా సీసీ కెమెరాలు : ఎస్ఐ రమాకాంత్ రావు మాట్లాడుతూ పట్టణంలో సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నాం. సీసీ కెమెరాల సంఖ్యను పెంచుతున్నాము. పట్టణంలో ప్రస్తుతం పది సీసీ కెమెరాలు ఉన్నాయి. నూతనంగా నలబై సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



బాదితునితో వివరాలు సెకరిస్తున్న ఎస్ రమాకాంత్ రావు



బీరువాలోని బట్టలను చెల్లచెదురు చేసిన దొంగాలు

స్వచ్ఛదేశంగా నిలుపడమే ప్రధాని మోడీ లక్ష్యం

- కేంద్ర ప్రభుత్వ పథకాలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు నిర్మించుకోవాలి
- సీసీ రోడ్ల నిర్మాణం కోసం తీవ్ర ప్రయత్నం
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి

వెల్దండ, జనవరి02, మనంన్యూస్ : భారత జాతిపిత మహాత్మ గాంధీజీ కలలు కన్న విధంగా స్వచ్ఛభారత్‌ను నిర్మించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కంకణం కట్టుకున్నారని, గతంలో పాలన సాగించిన నేతలు గాంధీజీ పేరును వినియోగించుకొని స్వప్రయోజనాలు పొందారని, అయితే నరేంద్రమోడీ మాత్రం నిస్వార్ధ, అభివృద్ధి మంత్రంతో పాలన సాగిస్తున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి అన్నారు. మండల పరిధిలోని బుడ్డోనిపల్లిలో మంగళవారం ఆచారి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్బంగా బుడ్డోనిపల్లిలోని ప్రతి కాలనీలోని ఇండ్ల వద్దకు వెళ్లి మరుగుదొడ్డి నిర్మించుకోవాల్సిన ఆవశ్యకతపై వివరించారు. మరుగుదొడ్ల నిర్మాణంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే అవకాశం ఏర్పడుతుందని, అంటు వ్యాదులు ప్రభలే అవకాశం ఉండదని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం నూతన రాష్ట్రంలో కొలువుదీరిన టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నీరుకారుస్తుందని, కేంద్రం విడుదల చేసిన నిధులను పక్కదారి పట్టిస్తుందని ఆచారి విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని, రాష్ట్రంలోని ప్రజలను కులాల ప్రాతిపదికన విభజిస్తూ, విభజించి పాలించే పరిస్థితిని తీసుకువచ్చిందని ఆయన తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలు, తండాలకు సీసీ రోడ్లు సంపూర్ణంగా ఏర్పాటు చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నట్లు, కల్వకుర్తి ప్రాంత అభివృద్ధి కోసం చివరి వరకు ప్రయత్నం చేయనున్నట్లు ఆచారి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్దులు, చేతకాని వారి ఇండ్ల ముందు మురుగును ఆచారి శుభ్రం చేశారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలపై కేసీఆర్ ఇచ్చిన హామీలపై ఆచారి ఆరా తీయగా, కేసీఆర్ పిట్టల దొరగా మాటలు చెప్పడమే తప్పా, మాటలకు, చేతలకు ఎక్కడా పొంతన లేదని గ్రామస్తులు ఆచారికి వివరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తే వచ్చే ఎన్నికల్లో నూటికి నూరు శాతం ఓట్లు బీజేపీకి వేసి ఆచారికి పట్టం కట్టనున్నట్లు గ్రామస్తులు ముక్త కంఠంతో చెప్పారు. కార్యక్రమంలో ఎన్‌వీఏ డైరెక్టర్ తిరుమల్‌రెడ్డి, మల్లారెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నం శేఖర్‌రెడ్డి, రాష్ట్ర దళిత మోర్చా నాయకులు నెక్కర కంటి శ్రీనివాసులు, జిల్లా కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి తాటికొండ కృష్ణారెడ్డి, వెల్దండ మండల అధ్యక్షులు జూలూరి బాలస్వామి, ఎంపీటీసీ జంగయ్య, సంతోష్, శ్రీకాంత్‌సింగ్, రవిరాథోడ్, జనార్దన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న తల్లోజు ఆచారి



గ్రామంలో కాలనీలను శుభ్రం చేస్తున్న తల్లోజు ఆచారి

యూత్ కాంగ్రెస్ నాయకుడికి నివాళు అర్పించిన భీరం దంపతులు

చిన్నంబావి, జనవరి 2,మనం న్యూస్: మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు భార్గవ్‌రెడ్డి(25) ఆకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్‌లో మృతి చెందాడు. మంగళవారం ఉదయం కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ భీరం హర్షవర్ధన్‌రెడ్డి హైదరాబాద్ ఆసుపత్రిలో కన్నీటి విడ్కోలు తెలిపారు. ఆయన సతీమణి విజయమ్మ గ్రామానికి చేరుకొని మృతదేహనికి నివాళు అర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోవిందు శ్రీధర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్‌కుమార్, జిల్లా నాయకులు ఈదన్నయాదవ్, శ్రీలత ప్రతాప్‌రెడ్డి, నాయకులు శేఖర్‌యాదవ్, నంది శేఖర్‌రెడ్డి, విష్ణుగౌడ్, కిరణ్‌కుమార్ తదితరులు ప్రగాఢ సంతాపం తెలిపారు.



అమ్మాయిపల్లిలో మృతుని కుటుంబాలను ఓదార్చుతున్న భీరం విజయమ్మ

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన

తిప్పర్తి అరుణా నర్సింహ్మారెడ్డి



ఆర్థిక సాయం అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు.

ఉప్పునుంతల, (మనంన్యూస్)జనవరి 02 : ఉపునుంతల మండల కేంద్రానికి చెందిన బర్ల మంజుల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం మండల ఎంపిపి తిప్పర్తి అరుణా నర్సింహ్మారెడ్డి విషయం తెలుసుకుని మృతురాలి ఇంటికి చేరుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారు చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించి పార్టీ తరుపున కుటుంబానికి అన్ని రకాల సదుపాలు కల్పిస్తు వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. పరామర్శించిన వారిలో మండల తెరాసా నాయకులు వెంకటయ్య ,యువజన నాయకులు సుధాకర్, ఎల్లయ్య శేఖర్, చిన్నజంగయ్య, శ్రీశైలం, సురేష్ పాల్గొన్నారు.

బీజేపీ వైపు అందరి చూపు

-బీజేపీలో చేరిన టీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు

- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి

వెల్దండ, జనవరి02, మనంన్యూస్ : బీజేపీ వైపు అన్ని వర్గాల ప్రజలు, వివిధ పార్టీలకు చెందిన నేతలు చూస్తున్నారని, కేంద్రంలో కొలువు దీరిన బీజేపీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అందులో భాగంగా వివిధ పార్టీలకు చెందని నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి తెలిపారు. మండల పరిధిలోని రాఘాయిపల్లిలో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఆచారి ఆద్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అత్యధిక మెజార్టీతో కొలువు దీరడం జరిగిందని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని తెలిపారు. గతంలో పాలన సాగించిన కాంగ్రెస్ విధానం ఎన్నికల సమయంలో ఓ విధంగా, ఎన్నికల అనంతరం మరో విధంగా ఉండేదని, అయితే బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పినదాని కంటే మరింత మెరుగ్గా పథకాలు, హామీలను అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఆచారి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ కొలువు దీరడం ఖాయమని, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్ని వర్గాల ప్రజలు కోరుకుంటున్నారని ఆచారి తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు బ్రమలు తొలిగాయని, కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేకుండా పోయిందని ఆచారి తెలిపారు. మోడీపై దేశ ప్రజలకు రోజురోజుకు విశ్వాసం పెరుగుతుందని, గతంలో ఏ పార్టీకి సాధ్యం కాని విధంగా బీజేపీ అత్యధిక రాష్ట్రాల్లో పాలన ప్రస్తుతం సాగిస్తుందని, త్వరలోనే మరిని రాష్ట్రాల్లో బీజేపీ పాగా వేయడం ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నం శేఖర్‌రెడ్డి, రాష్ట్ర దళిత మోర్చా నాయకులు నెక్కర కంటి శ్రీనివాసులు, జిల్లా కిసాన్‌మోర్చా ప్రధాన కార్యదర్శి తాటికొండ కృష్ణారెడ్డి, వెల్దండ మండల అధ్యక్షులు జూలూరి బాలస్వామి, ఎంపీటీసీ జంగయ్య, సంతోష్, శ్రీకాంత్‌సింగ్, రవిరాథోడ్, జనార్దన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. బీజేపీలో చేరిన వారిలో వినోద్, శేఖర్, మల్లయ్య తదితరులు ఉన్నారు.



రాఘాయిపల్లిలో ఆచారి ఆద్వర్యంలో బీజేపీలో చేరుతున్న టీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు

భూప్రక్షాలనలో నవాబ్‌పేట రెండవ స్థానం

– 98శాతానికి చేరుకున్న భూరికార్డుల సర్వే



భూసర్వే పత్రాలను అందజేస్తున్న దృశ్యం.

నవాబ్‌పేట జనవరి 2,మనం న్యూస్ః తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూసర్వే కార్యక్రమంలో జిల్లాలో నవాబ్‌పేట మండలం రెండవ స్థానానికి చే రుకుంది. గత మూడు నెలలుగా పూర్తి నిభద్దతతో భూరికార్డులను పరిశీలించి జిల్లా రెండవ స్తానానికి చేరుకోవడానికి ముఖ్యకారకులయ్యారు. మండలంలో 32గ్రామ పంచాయతీలు ఉండగా వాటికి 61,257సర్వే నెంబర్లు , 71,983విస్తీర్ణం ఉండగా దానిలో 60,322 సర్వే నెంబర్, 7,944కు పూర్తిగా క్లియరెన్స్ చేసినట్లు తహశిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం వ్యవసాయానికి ఉపయోగపడుతున్న భూమి వివరాలు మొత్తం కలిపి 55,951ఉపయోగపడని భూములు 685ఎకరాలుగా నవాబ్‌పేట మండలంలో ఉంది. 14,307ప్రభుత్వ, అసెంట్ భూములు ఉండగా దానిలో నుండి క్లియర్ కానివి 1018ఎకరాలుగా ఉన్నాయి. ఈ అన్ని భూములకు సంబంధించి ఖాతారులు 22,882 ఉండగా క్లియర్‌గా ఉన్నవి 22,445క్లియర్ కానవి 432గా గుర్తించినట్లు ఆయన తెలిపారు. ప్రజలకు సమా చారం ఇవ్వడంతో త్వరితగతిన చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు చాలా సహకరించారని ఆయన తెలిపారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న కొద్ది శాతం భూమిని త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన అన్నారు.

లింగంపల్లిలో భూసర్వే

నవాబ్‌పేట జనవరి 2,మనం న్యూస్ః మండల పరిదిలోని లింగంపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూసర్వేను ఎంపీపీ శ్రీనయ్య, తహశిల్దార్ శ్రీనివాసులు వ్యవసాయ కమిటి మండల అద్యక్షుడు ఉమాపతిరెడ్డి , విఆర్వో సత్యం, భూసర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు భూసమస్య లేకుండా ఉండాలనే శ్రద్దతో ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ గ్రామ అధ్యక్షుడిగా రాజేందర్‌గౌడ్



రాజేందర్‌గౌడ్ (ఫైల్ ఫోటో)

నవాబ్‌పేట జనవరి 2,మనం న్యూస్ః మండల పరిది లోని మరికల్ గ్రామంలో గ్రామ అద్యక్షునిగా రాజేందర్‌గౌడ్‌ను నియమిస్తున్నట్లు కాంగ్రెస్ సీనియ ర్ నాయకుడు నర్సిం హ్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపా రు. ఉపాద్య క్షునిగా మ్యాదరి చెన్నయ్య, జనరల్ సెక్రటరీగా శేఖర్, సహాయ కార్యదర్శిగా నీ లం, కోశాధికారిగా మిద్దె మల్లేష్‌ను నియమిస్తున్నట్లు ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో రాంమోహన్‌శర్మ, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు స్మశాన వాటిక స్థలం కేటాయించాలి

బాలానగర్ జనవరి 2,మనంన్యూస్ః బాలానగర్ మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని చిన్నరేవల్లి, పెద్ద రేవల్లి, తది తర గ్రామాలలో దళితులకు స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలని ఎమ్మార్పిఎస్ జిల్లా అద్యక్షుడు దీప్లానాయక్ తెలిపారు. తమ బృం దం నాలుగు గ్రామాలలో మంగళవారం పర్యటించడం జరిగిందని ఆయన అన్నారు. గ్రామాలలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. దళిత వాడల్లో మురికి కాల్వలు అద్వానంగా ఉన్నాయని ఆయన అన్నారు. దళితులకు ప్రభుత్వం వెంటనేమూడు ఎకరాల భూమిని కేటాయించాలని గ్రామాలలో గల నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూంలు కేటాయించాలని ఆయన అన్నారు.

వసతులు ఉన్నా వినియోగించడం లేదు

- **పెచ్చులు ఊడుతున్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం**
- **పట్టించుకోని పాలకులు**
- **కిరాయి భవనంలో ఆరోగ్య కేంద్రం**



ఊడుతున్న ఆసుపత్రి పెచ్చులను చూయిస్తున్న గ్రామస్థులు

జడ్చర్ల రూరల్ జనవరి 2,మనం న్యూస్ః

మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో అప్పటి ఆంధ్రప్రదేశ్‌లోని కల్వకుర్తి నియోజకవర్గం, మిడ్జిల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ,మంత్రి చిత్తరంజన్‌దాస్ 1992లో ఆరోగ్య ఉపకేంద్రానికి శంకుస్థాపన చేయడం జరిగింది. 1994లో కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని చిత్తరంజన్‌దాస్, ఎంపీ అయిన మల్లురవి హాస్పిటల్‌ను ప్రారంభించారు. దాదాపు 5,6సంవత్సరాలు ఈ యొక్క ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించారు. అయితే గత కొన్ని సంవత్సరాల నుండి ఇదే ఆరోగ్య బిల్డింగ్ నిర్లక్ష్యానికి గురి అయ్యింది. దీనిని ఎవ్వరూ కూడా పట్టించుకోలేదు. ఈ యొక్క బిల్డింగ్‌కు ప్రస్తుతం తాలం వేయడం జరిగింది. బిల్డింగ్ యొక్క పై కప్పులు పెచ్చులు ఊడుతున్నాయి. ఆరోగ్య కేంద్ర బిల్డింగ్ చుట్టు కంపచెట్లు, ముండ్ల పొదలు ఉంటున్నాయి. బిల్డింగ్ ఆవరణంలో గడ్డి మొలిచింది. రాత్రిపూట గుర్తు తెలియని వ్యక్తులు మద్యం తాగుతున్నారు. ఇతర కార్యక్రమాలు చేస్తున్నారు. ఆరోగ్య కేంద్రంలో కుక్కలు, పందులు సైతం నివాసం ఉంటుందన్న పరిస్థితులు ఉన్నాయి. ఆరోగ్య కేంద్రం ముందు ఉండే బోరు మోటర్‌సైతం పని చేయకుండా ఉందని, అధికారులు, ప్రజాప్రతినిధులుమాత్రం ఎవ్వరూ పట్టించుకోవడం లేదని, అనేక సౌకర్యాలు ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని విడిచిపెట్టి కమ్మరి ప్రభాకర్ చిన్న ఇంటిని ఆరోగ్య కేంద్రానికి రెంటుకు తీసుకొని వైద్య సేవలు నిర్వహిస్తున్నారు.ఇప్పుడు ఉంటున్న జడ్చర్ల నియోజకవర్గంలో మిడ్జిల్ మండలంలోని కొత్తపల్లి గ్రామ ఆరోగ్య కేంద్రాన్ని జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన మంత్రి లక్ష్మారెడ్డి రోజు మిడ్జిల్‌లోజరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు కొత్తపల్లి మీదిగుండా పోతున్నాడు కాని కొత్తపల్లి ఆరోగ్య కేంద్రాన్ని మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ సర్పంచ్ గొడుగు పాండు విమర్శించారు. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా చుట్టుపక్కల ఉంటున్నటువంటి గ్రామాలకు ఎంతో ఉపయోగపడు తుండేది. ముఖ్యంగా తాండాల్లో చిన్నపి ల్లలకు,గర్బిణీస్త్రీలకు ఇతర రోగాల భారిన పడిన వ్యక్తులకు చాలా ఇబ్బందుకలు గురి అవుతున్నారని అనిరుద్‌రెడ్డి యువసేన మిడ్జిల్ మండల అద్యక్షుడు రాగుల రమేష్ ఆరోపించారు. ఈ యొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కరెంట్ కూడా కట్ చేయడం జరిగిందని మంత్రి లక్ష్మారెడ్డి ఎన్నో పెద్దపెద్ద ఆసుప త్రిలను పట్టించుకొని వైద్య సేవలు అందిస్తున్నారు. కాని కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తిరిగి పునర్‌నిర్మాణం చేసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని మంత్రి లక్ష్మారెడ్డిని కొత్తపల్లి ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో డోలు శ్రీను,కృష్ణయ్య, దేవాలయ చైర్మన్ నరేష్, రఫీ, జాని, వార్డు మెంబర్ తదితరులు ఉన్నారు.

రైతు సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం



కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

ఆత్మకూర్,జనవరి2,మనంన్యూస్ః దేశానికి వెన్నముక్క లాంటి రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆహార్నిషలు కృషి చేస్తున్నారని సింగిల్‌విండో ఛైర్మన్ గాడి కృష్ణామూర్తి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజేందర్‌సింగ్, ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, ఎంపీటీసీ వెంకట్ నర్సింగారావు, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహంలో మంగళవారం రైతులకు 24గంటల విద్యుత్ అందజేసినందుకు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే రైతుల సంక్షేమాన్ని పాలకవర్గాలు పట్టించుకోవడం లేదని ఆరోపిం చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నాలుగు సంవత్సరాల్లోనే రాష్ట్రం అన్ని రంగాల లో అభివృద్ధి చెందిందని వారు పేర్కొన్నారు. రైతులకు 24గంటల విద్యుత్‌తో పాటు సాగు చేసుకుంటున్న పంటలకు ఎకరాకు రూ.4వేలు అందిస్తూ నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని వారు అన్నారు. రాబోవు 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో టీఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు అనిల్‌కుమార్ గౌడ్, టీఆర్‌ఎస్ ప్రధాన కార్యదర్శి మాసన్న, మశ్చేందర్‌గౌడ్, కో–ఆప్షన్ సీరాజుద్దీన్, రియాజ్, తుకారాంనాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీను, పట్టణ అధ్యక్షులు రవిందర్, పాటు తదితరులు పాల్గొన్నారు.

చౌడేశ్వరి ఆలయంలో పౌర్ణమి వేడుకలు

- **కొలిచే వారికి కొంగుబంగారంగా కొలువుదీరిన చౌడేశ్వరమ్మ**



వనపర్తిలోని చౌడేశ్వరి ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

వనపర్తి మనం ప్రతినిధి,జనవరి2,మనంన్యూస్ః శ్రీతొగట వీరక్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని పాన్‌గల్ రోడ్డులో కొలువుధీరిన శ్రీచౌడేశ్వరి దేవి ఆలయంలో భక్తులు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం అరంభంలో వచ్చిన పౌర్ణమిని పురస్కరించుకొని పట్టణానికి చెందిన రాములుశెట్టి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ఆలయానికి భారీగా తరలివచ్చి కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. కొలిచే వారికి కొంగుబంగారంగా చుట్టు ప్రక్కల వారు మొక్కులు తీర్చుకున్నారు. భారీగా తరలివచ్చిన భక్తులు అఖండ భజన కార్యక్రమాలు ఆలయంలో నిర్వహించారు. కార్యక్రమంలోని ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొంతం ప్రశాంత్, పట్టణ గౌరవ అధ్యక్షులు మధన్‌మోహన్, అధ్యక్షులు పవన్‌కుమార్, కోశాధికారి మద్దిలేటి, శ్రీనివాస్, శేఖర్, బిచ్చన్న, శంకర్, శేషయ్య, వెంకటేష్, రాజశేఖర్, ఉద్యోగ సంఘం నాయకులు మాదం చంద్రశేఖర్, చంద్రుడు, చింత కృష్ణ, రాజు, కిషోర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీల్లో ఉపాధ్యాయుడి ప్రతిభ

- **కృష్ణయ్య జాతీయ స్థాయికి ఎంపిక**

నవాబ్‌పేట జనవరి 2,మనం న్యూస్ః మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో తెలంగాణ మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్రస్తాయి పోటీల్లో గీతాంజలి కళాశాల తెలుగు అద్యాపకుడు బి. కృష్ణయ్య పాల్గొని 10కేఎం, 5కేఎం, 1500మీటర్లు, 400మీటర్ల పరుగుపందెంలో మూడు గోల్డ్‌మెడల్స్, 1 సిల్వర్‌మెండల్, రెండు బ్రాంజ్ సాధించనట్లు కళాశాల కరస్పాండెంట్ తెలిపారు. గోల్డ్‌మెడల్ సాధించిన అద్యాపకునికి జహీర్‌అక్తర్‌తో పాటు డైరెక్టర్లు, విజయ్, భానుప్రకాశ్, రహాత్‌లు అభినందించారు. ఆయన జాతీయ స్తాయికి ఎంపికయినట్లు ఆయన తెలిపారు.



మెడల్స్‌ను అందజేస్తున్న దృశ్యం

కేసీఆర్, నిరంజన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



శ్రీరంగాపురంలో కేసీఆర్, నిరంజన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు, రైతులు

శ్రీరంగాపురం, జనవరి 2, మనం న్యూస్: శ్రీరంగాపురం మండల కేంద్రంలోని తెరాస రైతుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిత్రపటాలకు మంగళవారం రైతులు, టీఆర్ ఎస్ కార్యకర్తలు అంబేద్కర్ చౌరస్తా నందు పాలాభిషేకం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల కు కొత్త సంవత్సరం కానుకగా 24గంటల ఉచిత విద్యుత్ సరఫరాను జనవరి 1న రైతుల పంటలకు కరెంటును 24గంటలు ఇచ్చే సదుపాయాన్ని సీఎం కేసీఆర్ చేశారు. ఈ సందర్భంగా శ్రీరంగాపురం మండలం రైతులు కేసీఆర్‌కు హర్షం వ్యక్తం చేశారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం 24గంటల కరెంటు ఇచ్చిన మొదటి రాష్ట్రంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామిలలో భాగంగా కేసీఆర్ ఉచిత విద్యుత్ రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా 2018లో చిరస్మర నీయంగా గుర్తుంటుందని తెరాస నాయకులు అన్నారు. అదే విధంగా ప్రభుత్వం ఎకరాకు రూ.8వేలు రైతుల పెట్టుబడికి ఇస్తుందని వారు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామిలను నెరవేర్చ డానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పృధ్వీ రాజ్, యం.డి జలీల్, మార్కెట్ డైరెక్టర్ పర్వతాలు, రైతు సమన్వయసమితి అధ్యక్షులు వహీద్దీన్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, రైతులు ఎస్.శ్రీనివాసులు, మూర్తి, సుధాకర్, సిహెచ్ ఆంజనేయులు, భీసన్న, బొక్కలయ్య, బాల్‌చంద్రయ్య, వార్డు సభ్యులు నాగరాజు, కురుమన్న, గుంటి కృష్ణయ్య, వెంకటేష్, బొజ్జన్న, భజన పెంటయ్య, భాస్కర్ బాలకిష్టి, రైతులు పాల్గొన్నారు.

కొత్తకోటలో:

మండల పరిధిలోని రామక్రిష్ణపురం గ్రామంలోని వ్యవసాయ పొలం దగ్గర సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి చిత్ర పటానికి మార్కెట్ చైర్మన్ రాజేశ్వరమ్మ భీం రెడ్డి మంగళవారం పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం రైతు లేనిదే రాజ్యం లేదని తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని వారు



సీఎంకేసీఆర్, ఎమ్మెల్యేఆల వెంకటేశ్వర రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేస్తున్న మార్కెట్ ఛైర్మన్ రాజేశ్వరమ్మ భీం రెడ్డి

అన్నారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవసాయం కోసం కరెంటు లేకపోవడంతో చేతికొచ్చిన పంట ఎండిపోవడంతో రైతులు పంటలను తగుల బెట్టేవారు. వ్యవసాయం కోసం తెచ్చుకున్న అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. రైతులు ఆత్మహత్యలు తగ్గాలంటే వ్యవసాయనికి 24 గంటల కరెంటు అవసరం అని భావించిన ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయనికి 24 గంటల కరెంటు జనవరి 1వ తేదినుండి ఇవ్వడంతో రైతులు ఎంతో ఆనందోత్సవంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నమ్మ, నాయకులు యుగెందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జగదీష్, హబీబ్, బుచ్చన్న, వహీద్, శ్రీను, అన్వర్, ఎర్రగొల్ల రాములు, బుజ్జినాయుడు, షేక్ అలి తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

వీపనగండ్ల,జనవరి2,మనంన్యూస్: మండల పరిధిలోని సంపత్‌రావుపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. వీపనగండ్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చేపల సాయిబాబు ఆధ్వ ర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా శివుడు, ఉపాధ్య క్షులుగా చంద్రశేఖర్, కోశాధికారిగా శ్రీను, ప్రధాన కార్యదర్శిగా సుల్తాన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చేపల సాయిబాబు ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిక్షపతి చంద్రయ్య, శివుడు, లక్ష్మయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామ కమిటీ సభ్యులతో మండల నాయకులు



పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ గుంత మౌనిక

ఎమ్మెల్యే ఆలకు శుభాకాంక్షలు తెలిపిన పట్టణ మహిళలు

కొత్తకోట, జనవరి2, మనం న్యూస్: ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ఎమ్మెలె ఆల వెంకటేశ్వర రెడ్డి స్వంత గ్రామం అన్నసాగర్‌కు మంగళవారం బయలు దేరి దేవరకద్ర శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర రెడ్డికి పుష్పగుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడి వారిని ఆప్యాయంగా పలుకరించి వారితో ముచ్చటించినట్లు ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ తెలిపారు.

నేడు గ్రామసభ

పెద్దమందడి,జనవరి2,మనంన్యూస్: మండల కేంద్రంలో గ్రామ పంచాయతి కార్యాలయం ముందు సర్పంచు శ్రీనివాసులు అధ్యక్షతన గ్రామసభ సమావేశాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు గ్రామ పంచాయతి కార్యదర్శి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామసభ కార్యక్రమంలో భాగంగా గత సమావేశంలో తీర్మానాలతో పాటు మురికికాల్వలు, పారిశుధ్య కార్యక్రమం, తాగునీటి సమస్య, డంపింగ్‌యార్డు తదితర సమస్యలపై చర్చిం చడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని పెద్దలు, వార్డుమెం బర్లు హాజరై గ్రామసభను విజయవంతం చేయాలని తెలిపారు.

ఉప్పునుంతలలో:

ఉప్పునుంతల మండలం తిప్పాపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ప్రజల సమస్యలను గ్రామ సభలో చర్చించారు. ఈకార్యక్రమంలో సర్పంచి అంజమ్మ, కార్యదర్శి ఈశ్వర్‌లాల్, వార్డుమెంబర్లు, ప్రజలు పాల్గొన్నారు.



తిప్పాపూర్‌లో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

అయోమయంలో సాక్షరభారత్ నిర్వహణ నిర్వాహకులు

బాలానగర్ జనవరి 2,మనం న్యూస్: బాలానగర్ మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని పలు గ్రామాలలో పని చేస్తున్న సాక్షార భారత్ నిర్వాహకులు సాక్షారభారత్ కేంద్రాలు, నిర్వాహణలో ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాకపోవ డంతో అయోమయంలో ఉన్నారు. సాక్షారభారత్‌కేంద్రాలు నిర్వహించడానికి డిసెంబర్ 31వరకే చివరి తేది ఉన్నందున కేంద్ర ప్రభుత్వం పొడిగించనందున నిర్వాహకుల్లో ఎటు తెలియని పరిస్థితి ఉన్నదని వారు తెలిపారు. తమకు గత పది నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని సాక్షార భారత్ కేంద్ర నిర్వాహకులు తెలిపారు.

ఎంపిటీసీ స్థానానికి 3 నామినేషన్లు దాఖలు

మిడ్జిల్ జనవరి 2,మనం న్యూస్: మిడ్జిల్ మండలంలోని లింగంపల్లి ఎంపిటిసి స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు 3 నామినేషన్లు నమోదు అయ్యాయని రిటర్నింగ్ అధికారి శంకరాచారి తెలిపారు. మరణించిన ఎంపిటిసి లింగప్ప, భార్య లింగమ్మతోపాటు రాములు, లక్ష్మణ్, స్వాతంత్రం అభ్యర్థులుగ నామినేషన్లు వేశారని తెలిపారు. 3వ తేదిన పరిశీలన, 6వ తేది వరకు ఉపసంహకరణకు గడువు ఉందన్నారు. అదే రోజు బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తామన్నారు. ఏకగ్రీవం కాని పక్షంలో ఈ నెల 11న పోలింగ్, 13న ఫలితాలు వెల్లడిస్తామన్నారు.

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఇష్టమైన ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నవారు ఆ ప్రయత్నంలో సఫలం కావచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదిరే సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

స్థాన చలనం సూచనలున్నాయి. ఉద్యోగంలో పని ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయి కానీ, ఇంట్లో మనశ్శాంతి తక్కువవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఆదాయ పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఆరోగ్యం విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం లేని ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఉద్యోగంలో పై అధికారుల మెప్పు పొందుతారు. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. పెళ్లికి, ప్రేమ వ్యవహారాలకు ఇది సమయం కాదు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

అధికారులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. ఫలితంగా అదనపు బాధ్యతలు మీద పడతాయి. కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు. ఇల్లు కొనేందుకు ప్లాన్ వేస్తారు. బదిలీ సూచనలున్నాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనురాధ, జ్యేష్ఠ)

సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. అటు ఉద్యోగంలోనూ, ఇటు ఇంట్లోనూ చికాకులు ఎదురవుతాయి. దూర ప్రయాణ సూచనలున్నాయి. పెళ్లికి ఇది సమయం.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం బాగానే ఉంటుంది. అయినా అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల మీద ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగం మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. తిప్పట ఎక్కువగా ఉంటుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

చేయాల్సిన పనులన్నీ సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్‌గానీ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

శుభ కార్యాలు తలపెడతారు. వ్యాపార రంగంలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలు సంభవం. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయాలి.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

24 గంటల నిరంతర విద్యుత్‌తో దేశంలోనే ఆదర్శం

రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు రవీందర్‌రెడ్డి



జిల్లా నాయకులు రవీందర్‌రెడ్డి

మదనాపురం,జనవరి2,మనంన్యూస్ : రైతు సంక్షేమమే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు రవీందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మనంతో ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని అందులో భాగంగానే వ్యవసాయానికి 24గంటల నిరంతర ఉచిత విద్యుత్‌ను అందజేస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. రైతులను ఆధునిక పద్దతుల ద్వారా బలోపేతం చేసేందుకు 5వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని ఏర్పాటు చేసి వ్యవసాయాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అంతే కాకుండా గ్రామ గ్రామానా రైతు సమితిలను ఏర్పాటు చేసి రైతులను చైతన్య పరుస్తుందని తెలిపారు. కాకతీయుల స్ఫూర్తితో మిషన్ కాకతీయ పథకాన్ని ప్రవేశపెట్టి ఈనాడు గ్రామాల్లో చెరువులకు నీటిని అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇవే కాకుండా రైతులు తమ వ్యవసాయం కోసం అప్పులు నివారించేందుకు ప్రతి ఎకరాకు రూ.4వేల చొప్పున సంవత్సరానికి రూ.8వేలు రైతు అకౌంట్‌లో జమ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వాలు చేయలేని వారు ఇప్పుడు తెరాస ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ చేస్తున్నారని అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని వాటిని ప్రజలు ఎవరూ కూడా పట్టించుకోవడం లేదన్నారు. కేసిఆర్ రైతుబిడ్డ అని ఆయనకు రైతు కష్టాలు తెలుసని అందుకే 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు వివరించారు. ఇవన్ని పరిష్కరించేందుకు మొట్ట మొదటగా భూసమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టి ఏళ్ల తరబడి ఉన్న భూసమస్యలను పరిష్కరించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రస్తుత టీఆర్ఎస్ పాలనతో వ్యవసాయం దండగా అన్న రోజులు పోయి వ్యవసాయం పండగ అనే రోజులు వచ్చాయని రైతు అభివృద్ధే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని మార్కెట్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతుకు మద్దతు ధర కల్పిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితోనే సాధ్యమవుతుందని అన్నారు.

ప్రజాతంత్ర లౌకిక శక్తుల ఐక్యతే...

అవకాశవాద, మతోన్మాద రాజకీయాలకు ప్రత్యామ్నాయం

- సీపీఐ జిల్లా కార్యదర్శి కందాళ రామకృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న కందాళ రామకృష్ణ

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 2,మనం న్యూస్: భారత దేశ రాజ్యాంగా విలువలకు, మూలసూత్రలను ధ్వంసం చేస్తున్న అవకాశవాద, మతోన్మాద, ఫాసిస్టు రాజకీయాలకు చరమగీతం పాడేందుకు వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులు ఐక్యం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కందాళ రామకృష్ణ అన్నారు. మంగళవారం సీపీఐ జిల్లా కార్యక్రమంలో ఏబీ బర్దన్ 3వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంరం కందాళ రామకృష్ణ మాట్లాడుతూ కమ్యూనిజం సిద్దాంతాన్ని నమ్మడంతోనే కాకుండా ఆ సిద్దాంతాన్ని పోరాటంగా మలిచి సమరశీల ఉద్యమాలను నడిపిన దిశాలి ఏబీ బర్దన్ అని కొనియాడారు. ఆయన నాగాపూర్ హింస రాజకీయాలకు ఎదురొడ్డి అనేక భౌతికదాడులను , నిర్బంధాలను ఎదుర్కొన్నారని ఆయన అన్నారు. ఏబీ బర్దన్ చివరి శ్వాస విచేంత వరకు డిల్లి అజయ్‌భవన్ కేంద్ర కార్యాలయంలోనే నివాసం ఉంటూ సాదాసీదాగా జీవనంగడిపి కమ్యూనిష్టు విలువకు ప్రాణం పోసి, ఎర్రజెండాకే వన్నె తెచ్చారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. సురేష్, ఎంబీ కృష్ణయ్య, ఎం. రాంమోహన్, ఎంఆర్ యూఎఫ్ జిల్లా కన్వినర్ అనీఫ్, అహ్మద్, సీపీఐ నాయకులు జబ్బార్, చాంద్‌పాష, ఖాజామైనోద్దీన్, మదుగౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాటమారయ్య 150వ జయంతి వేడుకలు

మఖ్తల్ జనవరి 2,మనం న్యూస్:మఖ్తల్ పట్టణంలోని నల్లజానమ్మ ఆలయంలో శ్రీశ్రీశ్రీ మాటమారయ్య 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ట్రస్ట్ సభ్యులు రవికుమార్‌యాదవ్, కాంత్ కుమార్, మిషన్ కార్తిక్,హన్మంతు, నవీన్ తెలిపారు. స్థానిక అంబేద్కర్ చౌక్ నుండి ఆలయం వరకు భక్తులు పెద్ద సంఖ్యలో స్వామీజీకి స్వాగతం పలికారని తె లిపారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. ఈ తర్వాత స్వామిజీకి స్వాగతం పలికారని తెలిపారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారని తెలిపారు. ఆ తర్వాత స్వామి వారికి వందన పూజ చేపట్టారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వార్థాన్ని విడనాడి సేవా గుణం కలిగి ఉండాలని, ఇతరులపై దయ , జాలి, కరుణ చూపించాలని అన్నారు. అనంతరం ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పిటీసీ వాకిటీ శ్రీహ రి, మార్కెట్ కమిటి చైర్మన్ పి. నర్సింహాగౌడ్, ఎంపీపీ సునితాగోపాల్‌రెడ్డి, రాజుల ఆశిరెడ్డి, నర్సింహారెడ్డి, భీంరెడ్డి తదితరులు హాజరయ్యారు.



స్వామివారిని సన్మానిస్తున్న ట్రస్ట్ సభ్యులు

విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



వినతిపత్రం అందిస్తున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు

మదనాపురం,జనవరి2,మనంన్యూస్:మహబూబ్‌నగర్ మండలంలోని బొయపల్లి గ్రామంలో సోమవారం కొందరు గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం హేయమైన చర్య అని మండల అంబేద్కర్ యూత్ సభ్యులు పేర్కొన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన నింధితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ మంగళవారం తహశీల్దార్ సింధూజకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సభ్యసమాజానికి సిగ్గుచేటని రోజు రోజుకు దేశ నాయకుల విగ్రహాలకు సమాజంలో రక్షణ లేకుండా పోతుందని పేర్కొన్నారు. విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను ప్రభుత్వం గుర్తించి కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు జగదీష్, శివరాములు, అక్షయ్, సత్యనారాయణ, నాగేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన లేని గ్రామంగా మఖ్తల్

మఖ్తల్ జనవరి 2మనం న్యూస్ : మఖ్తల్‌ను బహిరంగ మలవిసర్జన లేని గ్రామంగా తీర్చిదిద్దాలని తహశిల్దార్ ఓం ప్రకాశ్ పిలుపునిచ్చారు. మంగళవారం పంచాయతీ పరదిలో సర్పంచ్ భాగ్యచంద్రకాంత్‌గౌడ్ అధ్యక్షతన చేపట్టిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పని సరి అన్నారు. బహిరంగ మల విసర్జనతో అంటు వ్యాధులు ప్రబలుతాయన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే మురికి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అపరిశుభ్రంగా ఉంటే దోమలు వస్తాయని వాటి వల్ల ఆరోగ్యాలకు ప్రమాదకరమన్నారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని, అలాగే పరిశుభ్రతను పాటించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం తో ఆత్మగౌరవంగా ఉంటుందని, అలాగే ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, మలమూత్ర విసర్జనను నిర్మూలించాలని అందుకూ ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకుని నోడీఎఫ విలేజ్‌గా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఇళ్ల మధ్యలో చెత్తచెదారం లేకుండా చూసుకోవాలని, అలాగే ఎవరైనా చెత్త చేదారం ఎక్కడపడితే అక్కడ వేసినట్లయితే వారికి కూడా అవగాహన కల్పించి పరిశుభ్రత పాటించేలా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో శంకర్, వార్డు మెంబర్లు వాకిటి నర్సింహ్మా, బుజ్జప్ప, హన్మంతు, నాగలక్ష్మి, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న తహశిల్దార్ ఓం ప్రకాశ్

ఈ నెల 5న మత్స్యకారుల మహాగర్జన

దేవరకద్ర జనవరి 2,మనం న్యూస్: ఈ నెల 5న శంషాబాద్‌లో మత్స్యకా రుల మహాగర్జనకు జిల్లాలో ఉన్న మత్స్యకారులందరు పెద్ద ఎత్తున తరలిరా వాలని సంఘం జిల్లాకార్యదర్శి తెలుగు సత్తయ్య కోరారు. మత్స్యకారుల సమ స్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శంషాబాద్ నుండి ఆర్‌అండ్‌బీ గ్రౌండ్ వరకు ప్రదర్శన ఉంటుందని, అక్కడే బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. వచ్చే బడ్జెట్‌లో మత్స్యకారులకు ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలన్నారు. మృతి చెందిన మత్స్యకారులకు రూ.6లక్షల ఎక్స్‌గ్రేషియో చెల్లించాలన్నారు. చేపల విక్రయాలకు మార్కెట్లను నిర్మించి మత్స్యకారుల సంఘాలకు అప్పగించాలని మత్స్యకార మహిళలకు 75శాతం సబ్సిడీతో రూ.10లక్షల వరకు రుణాలు ఇవ్వాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిండాలని హెచ్చరించారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. మహాగర్జనకు తరలిరావాలని ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, భాష్కర్, తిరుప తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పిఎస్ పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎమ్మార్పిఎస్ ఆద్వర్యంలో ఈ నెల 6,7 తేదీల్లో చేపడుతున్న చలో నాగార్జున సాగర్‌ను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్ల శ్రీనివాసులు కోరారు. మంగళవారం మఖ్తల్ పట్టణంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రెండు రోజుల్లో నాగార్జునసాగర్‌లో ఎమ్మార్పిఎస్‌తో పాటు అనుబంధ సంఘాలకు రాజకీయ శిక్షణా తరగతులు ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వాలు మాదిగలకు సహకరించడంలేదన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు పోరాటాలు ఆగవని పేర్కొన్నారు. అల్లం నారాయణ, గద్దర్, ప్రవీణ్ కుమార్‌లాంటి పెద్దలు హాజరవుతున్నారని తెలిపారు. ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎంపిటీసీ స్థానానికి 3నామినేషన్లు

మఖ్తల్ రూరల్ జనవరి 2,మనం న్యూస్:మఖ్తల్ మండలంలోని లింగంపల్లి యంపిటిసి స్థానానికి మూడు నామినేషన్లు వచ్చినట్లు ఎన్నికల అధికారి శంకరాచాఇర తెలిపారు. మరణించిన యంపిటిసి లింగప్ప భార్య లింగమ్మతో పాటు రాములు, లక్ష్మణ్‌లు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేశారని తెలిపారు. నేడు పరిశీలన ఉంటుందని, 4న అభ్యంతరాలుంటే ఫిర్యాదులు చేయాలని, 6న మద్యాహ్నం 3గంటల వరకు ఉపసంహరణ గడువుఉంటుందని, అదే రోజు సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థుల గుర్తులను ప్రకటించడం జరుగుతుందన్నారు. జనవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు.

పంచాయతీరాజ్

ఉద్యోగుల పదవీ విరమణ


సన్మానిస్తున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ దంపతులు

మఖ్తల్ జనవరి 2,మనం న్యూస్:మఖ్తల్ పట్టణంలోని పంచాయతీరాజ్ విభాగంలో డిప్యూటీ ఈఈగా పని చేస్తున్న రామ్మూర్తి, చీఫ్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేసున్న సుదర్శన్‌గౌడ్ మంగళవారంతో పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ పి.నర్సింహాగౌడ్ దంపతులు ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ పదవీ విరమణ అనేది కేవలం ఉద్యోగానికి మాత్రమేనని, మనసుకు కాదన్నారు. తమ శక్తి ఉన్నంత వరకు ఇతరులకు సాయం చేస్తూనే ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సునితాగోపాల్ రెడ్డి, అన్ని పార్టీల నేతలు, అధికారులు ఉద్యోగులు హాజరయ్యారు.

మహాసభలను జయప్రదం చేయండి

వనపర్తిటౌన్,జనవరి2,మనంన్యూస్: శాస్తా బయో ఫ్యూయల్ ప్రయివేట్ లిమిటెడ్ హమాలి సంఘం సీఐటీయు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆల్ హమాలీస్ జిల్లా మహాసభలను పెబ్బేరు మండలంలోని బ్రిడ్జి రంగాపూర్ గ్రామంలో ఈనెల 3న నిర్వహిస్తున్నట్లు సీఐటీయు వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్లరాజు, పుట్ట ఆంజనేయులు, జి.బాలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలకు హమాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలోని అన్ని రంగాల హమాలి కార్మికులు, ఉదయం 10గంటలకు చేరుకోని సభను జయపద్రం చేయాలని వారు కోరారు.

ఆశా కార్యకర్తలకు అవగాహన సమావేశం



గోపాల్‌పేట,జనవరి2,మనంన్యూస్:మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మండలంలోని ఆశా కార్యకర్తలకు పీహెచ్‌సీ డాక్టర్ మంజుల అధ్యక్షతన అవగాహన స మావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ము ఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. ఆశా కార్యకర్తలకు వారి పారితోషికము గురించి తెలుసుకున్నారు. మరియు ఐడిఎస్‌పీ గురించి గ్రామాలలో వచ్చే వ్యాధుల గురించి ఆశాలకు అవగాహన కల్పించారు. కేసీఆర్ కిట్టు గురించి నాలుగు విడుతలుగా వచ్చే డబ్బుల గురించి వివరించారు. ఆసుపత్రిలో ప్రసవం జరిగిన కాశమ్మ రెండవ కాన్పు వారికి కేసీఆర్ కిట్టు ఇవ్వ డం జరిగింది. ఈ సమావేశంలో సిహెచ్‌సీ విష్ణువర్ధన్‌గౌడ్, నిరంజన్, నాగరత్న మ్మ, చంద్రయ్య, జ్ఞానేశ్వర్, రత్నకర్, మధుబాబు, రాజేందర్, భూషన్, ఏఎన్ ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు


నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

వంగూరు, జనవరి 02, మనం న్యూస్ : వంగూరు మండలంలోని డిండి చింతపల్లి జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలలో మంచి విద్యాబోదన చేస్తున్న ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులకు వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్

అచ్చంపేట రూరల్ (మనంన్యూస్)జనవరి 02 : సీఎం రెడ్డి ఆద్వర్యంలో 08.01.2018 నుండి ఐనూల్ గ్రామంలోని క్రికేట్ టోర్నమెంట్ జరుగుతుందని ఎన్.ప్రకాశ్, వంశీనాయక్, కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ యొక్క జట్ల పేర్లను ఫోన్‌నెంబర్‌లను 8501940670 , 9666703094, 8096866806 నకు ఫోన్ చేయాలని కోరారు. మొదటి ఫ్రైజ్ దాత 10,000/ సీఎం రెడ్డి 2వ బహుమతి దాత ప్రకాశ్ నాయక్ 5000/ రూ.లు ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

శ్రీ మడేలయ బ్రహ్మోత్సవాలు

అచ్చంపేటరూరల్, జనవరి 02 మనం న్యూస్: అచ్చంపేట పట్టణంలోని సాయినగర్ కాలనీలో ఉన్న మడేలయ ఆలయం వద్ద ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు రజక సేవాసంఘ: అద్యక్షులు సుంకరి లింగం ఒక ప్రకటనలో తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల రజకులు విధిగా హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. రజక సేవాసంఘం ఆధ్వర్యంలో ఉదయం 9.00 గంటల నుండి అచ్చంపేట పట్టణంలోని ఉట్ల కోనేరు నుండి మడేలయా రథోత్సవం ఊరేగింపు ప్రారంభం కానున్నట్లు సంఘం అధ్యక్షులు సుంకరి లింగం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఆయుత ధర్మదీక్ష పోస్టర్ విడుదల


ఆయుత దీక్ష పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

ఇటిక్యాల జనవరి 2 మనం న్యూస్ : కాంట్రిబ్యూటరీ పించన్ విదానం రద్దు చేసి పాత పించన్ విదానం అమలు చేయ్యాలి అని డిమాండ్ చేస్తూ ఉద్యోగ ఉపాద్యాసంఘాలు తపేట్టిన ఆయుత దర్మదీక్ష గోడపోస్టర్‌ను ఎర్రవల్లి చౌరస్తాలోని పదవ బేటాలియాన్‌లోని ప్రభుత్వ పాఠశాలలోని యంఇఓ రాజు ఆయాఉపాద్యాయసంఘం నాయకులు విడుదల చేసారు. ఆయుత దర్మ దీక్ష జనవరి 7వ తేది ఆదివారం సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో తలపేట్టినట్లు ఈదిక్షకు జోగుళాంబగద్వాల జిల్లాలోని అన్ని మండలాల పరిదిలోని ఆయా ఉద్యోగ ఉపాద్యాయసంఘాలు తరిలివచ్చి విజయవంతం చేయ్యాలి అని పిలుపునిచ్చారు. 2004 తర్వాత ఉద్యోగంలో చేరినవారికి కాంట్రిబ్యూటరీ పించన్ విధానం అమలు ఆవుతుందని దిన్నీ రద్దుచేసి పాత పించన్ విధానం అమలు చేసేలా ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి పరిష్కారందిశగా పోరాడుదామని ఈదిక్షకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతంచేయ్యాలి అని కోరారు. అదేవిదంగా పిఆర్‌టియు.ఉపాద్యాయసంఘంఆద్వర్యంలో తీసుకోచ్చిన2018 క్యాలేండర్ డైరీ,ఆఫిస్ క్యాలేండర్‌ను యంఇఓ రాజు చేత విడుదల చేయించారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయులు గోపాల్ తిమ్మప్ప, రవికుమార్, రమెష్, బౌద్దరెడ్డి, ఖరెందర్, రవిందర్‌రెడ్డి, క్లస్టర్ ఆకాడమిక్ కోఆర్డినేటర్, విజయభాస్కర్, కృపాకర్, రవికూమర్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

జిల్లా ఆవిర్భావంతో అభివృద్ధి పథంలో కందనూలు

- నూతన జిల్లాలో నెరవేరిన నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ
- కల్వకుర్తి ఎత్తిపోతలతో కందనూలు బీళ్ళపై కృష్ణమ్మ పరుగులు
- కృష్ణాజలాల రాకతో తగ్గిన వలసలు, పెరిగిన వనరులు
- మిషన్ భగీరథ పథకంతో నిండిన చెరువులు, ఊపందుకున్న వ్యవసాయం
- అధికారుల చొరవతో పరుగులు పెడుతున్న పాలన,ప్రజలకు అందుతున్న అభివృద్ధి
- జిల్లాల పునర్విభజనలో కందనూలుకు స్థానం ఇచ్చినందుకు రాష్ట్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్న ప్రజలు

నాగర్‌కర్నూల్ టౌన్, జనవరి02, మనంన్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాల పునర్విభజనలో భాగంగా రెవెన్యూ డివిజన్‌గా కొనసాగుతున్న కందనూలు(నాగర్‌కర్నూల్)ను 11 అక్టోబర్ 2016 విజయదశమి శుభదినాన నూతన జిల్లాగా ఆవిర్భవించింది. 10 లక్షల జనాభా కలిగి 3 రెవెన్యూ డివిజన్‌లతో 4 అసెంబ్లీ నియోకవర్గాలు 20 మండలాలు 16 మండల పరిషత్‌లతో 349 గ్రామ పంచాయితీలు 6924 చ.కి. మీల భౌగోళిక విస్తర్ణంతో నూతన జిల్లాగా కంద నూలు అవతరించింది. రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లాంఛనంగా ఈ జిల్లాను ఆవిష్కరించారు. ఈ నూతన జిల్లాలో మొదటి కలెక్టర్‌గా ఇ.శ్రీధర్, నూతన జిల్లా ఎస్పీగా కల్మేశ్వర్ సింగెన్‌వార్, సంయుక్త కలెక్టర్‌గా సురేందర్‌కరణ్‌లు నియమితులయ్యారు. సుదీర్ఘ అనుభవం కల్గిన జిల్లా అధికారుల చొరవతో జిల్లాలో పరిపాలన ప్రజారంజకంగా కొనసాగుతుంది. జిల్లాలో10 లక్షల మంది నివసిస్తుండగా సగటున జిల్లా అక్షరాస్యత శాతం 54.38గా నమోదైంది. వ్యవసాయేతర రంగాల ద్వారా 4లక్షల 56వేల 760 మంది వివిధ పనులలో నిమగ్న మైంది. ఉపాధిని పొందుతున్నారు. 2 లక్షల 53వేల 150 మంది వ్యవసాయ భూములు ఉన్నాయి. ప్రధాన పంటలు ప్రత్తి, మొక్కజొన్న, వేరుశెనగ, వరి, వ్యవసాయ అనుబంధంగా రైతులు పశుపోషణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. 2 లక్షల 39వేల 523 ఆవులు ఉండగా, లక్షా 6వేల373 బర్రెలు, 6లక్షల 62వేల 717 గొర్రెలు, లక్షా 95వేల 845 మేకలు ఉన్నాయి. వ్యవసాయ అనుబంధం రంగంగా కోళ్ళపరిశ్రమ అభివృద్ధి చెందింది. 200 చెరువులలో రైతులు చేపల పెంపకాన్ని కొనసాగిస్తున్నారు. వీటి ద్వారా 21వేల 959 మంది మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. 2017 నవంబర్ నాటికి జిల్లాలోని అన్ని చెరువులలో 7వేల 780 టన్నుల చేపలను వదిలారు.

విద్యావ్యవస్థ



విద్యాభివృద్ధిలో విద్యార్థులు

జిల్లాలో 646 ప్రాథమిక పాఠశాలలు,38వేల 930 మంది విద్యార్థులు , 234 ప్రాథమికోన్నత పాఠశాలలు 31వేల 371 మంది విద్యార్థులు. 237 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 64వేల 774 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. 2 మాడల్ స్కూల్స్, 16 కస్తూర్బ పాఠశాలలు, ఒక సెంట్రల్ స్కూల్, 59 జూనియర్ కళాశాలలు, ఒక ఎంబిఎ కళాశాల,7 బిఎడ్ కళాశాలలు, ఈ జిల్లాలో విద్యార్థులకు విద్యనందిస్తున్నాయి.

ప్రజాపంపిణీ వ్యవస్థ



అభివృద్ధిపై మాట్లాడుతున్న కలెక్టర్

జిల్లాలో 558 రేషన్ దుకాణాలు ఉండగా 2 లక్షల 26వేల 991 మంది తెల్లరేషన్ కార్డు కల్గిన లబ్దిదారులు ఉన్నారు. 18 వేల 569 మంది అంత్యోదయ కార్డు దారులను కలిగి అన్నపూర్ణ పథకం ద్వారా బియ్యంపొందే లబ్దిదారులకు ప్రభుత్వం చౌకధరలకు సరుకులను అందజేస్తుంది.

ఆరోగ్య కేంద్రాలు



పోలీస్ అమరవీరుల దినోత్సవంలో భాగంగా రక్తదానం నిర్వహిస్తున్న కలెక్టర్, ఎస్పీ

కందనూలు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో 179 హెల్త్ సబ్ సెంటర్లు, 24 మండల కేంద్రాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా కేంద్రంలో ఏరియా ఆసుపత్రి, 21 ఆయుర్వేద ఆసుపత్రులు, 5 హోమియ ఆసుపత్రులు, 9 యునాని ఆసుపత్రులు, 33 మంది ప్రభుత్వ డాక్టర్లు జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో చాలా ఆసుపత్రులలో 330 పడకల ఆసుపత్రులు అందుబాటులోకి వచ్చి ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నాయి.

భారీ నీటిప్రాజెక్టులు

నాగర్‌కర్నూల్ జిల్లాలో 4భారీ నీటి ప్రాజెక్టులు ఉన్నాయి. వీటిలో మహత్మగాంధీ క ల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని ఎల్లూరు, జొన్నలబొగుడ, గుడిపల్లి, ఎత్తిపోతల పథకాల కింది జిల్లాలో 3లక్షల 10 వేల ఎకరాలకు సాగునీరందుతుంది. దీనికి తోడు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పనులు జిల్లాలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని ప్రత్యేకతలు కందనూలు జిల్లాకు ఉన్నాయి. విస్తారమైన అడవులు నదీతీరంలో ఆధ్యాత్మికత, ప్రసిద్ద దేవాలయాలు ఈ జిల్లాకు తలమానికంగా ఉండి, నల్లమల్లకు పర్యాటక శోభ సంతరించుకుంది. కందనూలు జిల్లా 90 శాతం ప్రజానికం గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. అందుకే కందనూలు జిల్లాలో ఎక్కడ చూసిన పల్లెతనం ఉట్టిపడుతుంది.ఏమూలకు వెళ్ళిన పల్లెతనం పలకరిస్తుంది. మహత్మగాంధీ ఎత్తిపోతల పథకంతో జిల్లా సస్యశ్యామలంగా మారుతుంది. కల్వకుర్తి, అచ్చంపేట నియోజకవర్గాలలో కూడా అధికారుల చొరవతో కృష్ణాజలాలను అందిస్తున్నారు.ఈ నియోజకవర్గాలలో కూడా పాడుబడిన బీడు భూములు పంట పొలాలుగా మారాయి. దీంతో వలసలు చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. జిల్లాలో 4లక్షల63 వేల ఆయకట్టుకు సాగునీరు అందుతుంది.రూ. 40 వేల కోట్లతో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తయ్యాయనే చెప్పవచ్చు. మిషన్ భగీరథ పథకం కింద 535 చెరువులను ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 కి ంద పునరుద్ధరించారు. గ్రామాలలో తాగునీటి ఎద్దడి రాకుండా జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రణాళికలతో ముందుకు పోతుంది.



కలెక్టర్ కార్యాలయం

కందనూలుకు హరిత శోభ

కందనూలు జిల్లాగా అవతరించిన అనంతరం నగర శోభ ఉట్టిపడుతున్నది. కందనూలు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. అందులో భాగంగా పట్టణంలో కేసరి సముద్రాన్ని మినీ ట్యాంక్‌బండ్‌గా రూపొందించేందుకు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పట్టణంలో ప్రధాన రహదారిని 4లైన్ల రోడ్లుగా మార్చారు. ప్రధాన రోడ్డు మధ్యలో రాయితో నిర్మాణం చేసిన డివైడర్ ఒక ప్రత్యేకత అయితే డివైడర్ మధ్యలో నాటిన పచ్చటి మొక్కలు బటర్‌ఫ్లై లైట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి నాగర్‌కర్నూల్ పట్టణానికి నగర శోభ సంతరించుకుంది. పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానంలో హైమాక్స్ బల్బులను అమర్చడంతో స్టేడియాన్ని తలపిస్తుంది. క్రీడాకారులకు అనుకులంగా మారింది. జిల్లా కేంద్రం నుండి 3 కి. మీ దూరంలో కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని దేశిటిక్యాల చివారులో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాలభవనాలను నిర్మించేం దుకు స్థలాన్ని ఎంపిక చేసింది. 2017 విజయదశమి సందర్భంగా రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్, పో లీస్ అధికారి కార్యాలయాల సముదాయ భవనాలకు భూమి పూజ నిర్వహించారు.ప్రస్తుతం నిర్మాణ పు పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. ఒక్క సంవత్స రంలో నాగర్‌కర్నూల్ పట్టణం రూపురేఖలు మారనున్నాయి.

విస్తారమైన అటవిసంపద అచ్చంపేట సొంతం

జిల్లాలోనే అచ్చంపేట ని యోజకవర్గం నల్లమల అడవిలో 2వేల 498 చదరపు కిలోమీటర్ల మేరకు నల్లమల అటవీప్రాంతం విస్తరించి ఉంది. ఇక్కడ మున్ముందు చెంచులకు ఉపాధి చూపించడంలో అటవి ఉత్పత్తులతో ఎంతగానో తోడ్పడుతుంది. జిల్లా ప్రజానీకానికి దీని ఆధారిత పరిశ్రమలు నెలకొల్పేందుకు చాలా అవకాశాలు ఉన్నాయి. అచ్చంపేట నియోజకవర్గం నుండి శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి విస్తరించి ఉండటంతో ప్రతిరోజు వేలాది వాహ నాలలో పర్యాటకులు ఇక్కడికి వచ్చి వెళ్తుంటారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గంలో ఉమామహేశ్వరం, మద్దిమడుగు, సలేశ్వరం, మల్లెల తీర్థం, రంగాపూర్ దర్గాలతో పాటు అక్కామహదేవి గుహల లాంటి అనేక చరిత్రక కట్టడాలు ఇక్కడ వెలిశాయి. నల్లమల అడవి పెద్దపులలతో పాటు అనేక అటవి మృగాలకు ఈ అడవి ఆశ్రయం ఇస్తుంది. అమ్రాబాద్ ప్రాంతాన్ని టైగర్‌జోన్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ప్రకటించింది. ఇక్కడే నిజాం నవాబ్ కాలం నాటి చారిత్మాత్మక కట్టడాలు ఉన్నాయి. ఇవన్ని కూడా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.



ప్రభుత్వ కార్యాలయాల భూమి పూజ సంధర్భంగా సభలో ప్రసంగిస్తున్న మంత్రి హరీష్‌రావు (ఫైల్)

కృష్ణమ్మ రాకకు ముఖద్వారం కొల్లాపూర్

కొల్లాపూర్ నియోజకవర్గం అడవి సంపదకు కృష్ణానది హోయలకు ప్రకృతి సౌందర్యానికి కృష్ణాజలాల రాకకు ముఖద్వారంగా ఉ ంది. కొల్లాపూర్ నియోజకవర్గం పర్యాటక రంగంగా అభివృద్ధి చెందడానికి ఎక్కువ అవకాశాలున్నాయి. జోగులాంభ జిల్లాలో ప్రియదర్శిని ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా సాగు నీరు అందడంతో పాటు అప్పట్లోనే పలు చిన్నచిన్న ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం నిర్మించింది.వీటిని సద్వినియోగం చేసుకోవడంతో కొల్లాపూర్‌నియోజకవర్గం ఇంచుమించు వ్యవసాయం అభివృద్ధి చెందింది. అదేవిధంగా మహ్మాత్మగాంది కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పలు రిజార్వాయర్‌లతో దర్శనం ఇస్తుంది. పచ్చని పంటలకు, మామిడితోటలకు కొల్లాపూర్ నియోజకవర్గం ఎంతో ప్రసిద్ధి, సురభీ సంస్థానీ దిశులా ఉనికిని చాటిచెప్పే చారిత్రక కట్టడాలతో కొల్లాపూర్ చూపర్లను ఆకట్టుకుంటుంది. ఈ ప్రాంతంలో సింగోటం లక్ష్మినర్సింహ్మాదేవాలయంతో పాటు కొల్లాపూర్‌లో మాదవస్వామి దేవాలయంలో , కృష్ణానదితీరంలో సోమశీలలో సంగమేశ్వర ఆలయం, జెటప్రోల్ ఆలయం, పెద్దకొత్తపల్లి మండలం నాయినోనిపల్లి మశమ్మ ఆలయాలు ప్రసిద్ధి చెందాయి. ఇవన్ని కూడా గత ఎన్నో ఎండ్ల నుండి పర్యాటకులకు ఆనందాన్ని పంచుతున్నాయి. గత సంవత్సరం నుండి కృష్ణానదిలో సోమశీల నుండి కృష్ణానది అందాలను తిలకించడానికి పర్యాటకుల సౌకర్యార్థం రాష్ట్ర పర్యాటక శాఖ ఒక లాంఛీని ఏర్పాటు చేసింది. దీంతో పర్యాటకుల ఉధృది పెరిగిందని చెప్పవచ్చు.

రాజధానికి సమీపంలో కల్వకుర్తి

కందనూలు జిల్లాలో కల్వకుర్తి నియోజకవర్గం హైదరాబాద్ నగరానికి అతిచేరవలో ఉండటంతో ఇక్కడ పాడి పరిశ్రమ అభివృద్ధి చెందింది. ప్రతిరోజు ఇక్కడి నుండి 3 లక్షల లీటర్ల పాలను రైతులు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తీసుకపోతూ ఉంటారు. పాడిపరిశ్రమల జీవనాధారంగా ఇక్కడ రైతులు జీవనం కొనసాగిస్తున్నారు. దీనికి తోడు ఇక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం అందుబాటులోకి రావడంతో కల్వకుర్తి నియోజకవర్గంలోని భూములకు మంచి డిమాండ్ ఉన్నది. అందుకే రియల్ ఎస్టేట్ రంగంలో కల్వకుర్తి భాగా అభివృద్ధి చెందింది. అచ్చంపేట-హైదరాబాద్‌జాతీయ రహదారిపై ఎకరం రేటు కోట్ల రూపాయలకు చేరింది. ఈ విధంగా ఈనియోజకవర్గం భూములు రాష్ట్రంలోని ప్రముఖులు కొనుగోలు చేశారు. ఇక్కడ వ్యాపారానికి సంబంధించి పత్తిపంట అధికంగా పండుతుంది.ఈ నియోజకవర్గంలో 2 స్పిన్నింగ్ మిల్లులు ఉన్నాయి. ఇక్కడ రైతులు సాగులో అందరికంటే ముందున్నారు. కాల్వల ద్వారా నీరు రావడంతో మరింత అభివృద్ధిని సంతరించుకుంది. ఈ నియోజకవర్గంలో డిండి ప్రాజెక్టు నీటిని చేరవేసే పెద్దవాగు ఇంచుమించు నియోజకవర్గమంతా కూడా విస్తరించి ఉంది.ఈ నదివెంబడి నివాస గ్రామాలు వెలియడంతో నాగరికత కూడా అభివృద్ధి చెందింది. ఇటు అభివృద్ధిలో అటు నాగరికత లో ప్రభుత్వ సాయం అందిపుచ్చుకోవడంలో,విద్యలో, పారిశ్రామిక రంగం తదితర అన్ని విషయాలలో నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధి పథంలో కొనసాగుతుంది.



33వ. వార్షికోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంపత్ కుమార్

యువకుల ఐక్యత అభినందనీయం

- ఎమ్మెల్యే ఎస్.ఎ సంపత్ కుమార్
- ఘనంగా ఆదర్శ యువజన సంఘం 33వ. వార్షికోత్సవం

అలంపూర్, జనవరి 02, మనం. న్యూస్ : ఆదర్శ యువజన సంఘం యువకుల ఐక్యత అభినందనీయమని ఎమ్మెల్యే ఎస్.ఎ సంపత్ కుమార్ తెలిపారు. పట్టణంలోని సంతోష్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన ఆదర్శ యువజన సంఘం 33వ. వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే ఎస్.ఎ సంపత్ కుమార్, సైన్‌టిస్టు డాక్టర్ ఆర్.ఎస్. ప్రసన్న కుమార్, టిఎస్‌విఎ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ యు.ఆర్. రమేష్, సర్పంచు పి. జయరాముడు ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆదర్శ యువజన సంఘం యువకులు ఐక్యంగా 33 సంవత్సరాలుగా నిరంతరాయంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యువకులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలు నిర్వహించడం సమాజ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. సంతోష్ నగర్‌లో నెలకొన్న సమస్యలను నా దృష్టికి తెచ్చారని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. డాక్టర్ ఆర్.ఎస్. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ... చదువుకున్న యువతీ, యువకులు అంతర్జాలంలో సాంకేతిక నైపుణ్యం పెంచుకునేందుకు కంప్యూటర్ సెంటర్ ఏర్పాటు కోసం లక్ష రూపాయలు అందజేస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్ యు.ఆర్. రమేష్ మాట్లాడుతూ... తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ వహించి చదువు, సామాజిక చైతన్యంలో ముందుకు నడిచే విధంగా దృష్టి పెట్టాలని సూచించారు. బాల్యంలో తాను గడిపిన విషయాలను గుర్తు చేశారు. వీధిలో నెలకొన్న సమస్యలను అధ్యక్ష, కార్యదర్శులు డి. రమేష్, ఎ. వెంకటేష్‌లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యదర్శి వార్షికోత్సవ నివేదికను వివరించారు. ఉత్తమ ఉద్యోగిగా ఉపాధ్యాయురాలు యు. రాధను ఎమ్మెల్యే, డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ రమేష్ కుమార్, సర్పంచులు సన్మానించారు. చదువుల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులు ప్రియాంక, పవన్ కళ్యాణ్‌లకు రజత పతకాలతో సత్కరించారు. అంతకు ముందు వార్షికోత్సవ సందర్భంగా కబడ్డీ, లాంగ్ జంప్, షాట్‌పుట్, రన్నింగ్, మూడు కాళ్ల పందెం, తాడాట, గోనసించి, సైకిల్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పి. జగజీవన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిటిసి సదానందమూర్తి, సిపిఎం నాయకులు దేవదాసు, సిపిఐ నాయకులు పెద్దబాబు, టిఆర్ఎస్ నాయకులు జానయ్య, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, వీధి పెద్దలు మద్దిలేటి, శేషన్న, యువజన సంఘం యువకులు, ప్రజలు పాల్గొన్నారు.



ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన యు. రాధను సన్మానిస్తున్న ఎమ్మెల్యే, డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ రమేష్

ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు

జిల్లా వైద్యాధికారి డాక్టర్ సునీత

అలంపూర్, జనవరి 02, మనం. న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వం మెరుగైన వైద్య సౌకర్యం కల్పిస్తుందని జిల్లా వైద్య అధికారి డాక్టర్ సునీత తెలిపారు. మండల పరిధిలోని క్యాతూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత, క్యాతూర్ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ అనురాధలు మాట్లాడారు. జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో జరిగే ఆరోగ్య విషయాలపై ఆశా వర్కర్లకు నెల వారీ రిపోర్టు గురించి చర్చించారు. ప్రతి గర్భిణీ పేరు, ఆధార్, అకౌంట్ నెంబర్లు ఏఎన్‌ఎం వద్ద ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు, పౌష్టికాహారం, గ్రామీణ పారిశుధ్య కమిటీ సమావేశంను ఏర్పాటుకు ముందే సభ్యులకు తెలియజేయాలని ఆదేశించారు. కాన్పులు ప్రభుత్వ ఆస్పత్రిలో అయ్యేలా మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. పుట్టిన పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలన్నారు. సిఎఎంబిఎ కాంబా(కార్నియా, అంధత్వ ముక్త భారత్ అభియాన్) సభ్యులు డాక్టర్ లక్ష్మి కంటి వెలుగు, అంధత్వ నివారణ గురించి మాట్లాడారు. అంధత్వం ఎలా ఏర్పడుతుంది, దానిని నివారించే మార్గాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. సక్ష్యం అనే స్వచ్ఛంద సేవా సంస్థ అధత్వ నివారణ కోసం పేదలకు ఉచిత కంటి ఆపరేషన్ చేయిస్తున్నట్లు గుర్తు చేశారు. సిఎఎంబిఎ కింద ఎంపిక చేసిన లింగనవాయి, గొందిమల్ల, భైరాపురం, బస్వాపురం, సింగవరం, ర్యాలంపాడు, సుల్తానాపురం గ్రామాల్లో కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఆపరేషన్ చేయించినట్లు తెలిపారు. అనుకున్న స్థాయిలో కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ లక్ష్మికాంతం, సూపర్ వైజర్లు ప్రమీలమ్మ, సంధ్యారాణి, హెల్త్ అసిస్టెంట్లు నాగశేషయ్య, బాలీశ్వర్‌శెట్టి, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



వైద్య సేవల నిర్వహణపై వివరిస్తున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ సునీత

ప్రభుత్వ పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు

- ప్రణాళికా బద్ధంగా చదువుల్లో రాణించాలి : ఎంఇఓ

అలంపూర్, జనవరి 02, మనం. న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని న్యూప్లాట్స్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయురాలు అన్నపూర్ణలు కేక్‌కట్ చేసి విద్యార్థులకు పంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దేశ భక్తిని చాటుతూ 'తేనెల తేటల మాటలతో మన దేశ మాతనే కొలిచెదము' అంటూ విద్యార్థులు బృందగానం వినిపించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల(దళితవాడ)లో నూతన సంవత్సరం దినోత్సవం సందర్భంగా ఎంఇఓ అశోక్ కుమార్, ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు అహ్మద్ హుస్సెన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు లడ్డూ, మిఠాయిలు పంపిణీ చేశారు. కొత్త సంవత్సరంలో ప్రణాళిక బద్ధంగా చదువుల్లో రాణించాలని విద్యార్థులకు సూచించారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్నాయని, ఇప్పటి వరకు జరిగిన పాఠ్యాంశాలను శ్రద్ధతో రివిజన్ చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్రామయ్యశెట్టి, నాగరాజు, రాజశేఖర్, శ్యాంసన్, అస్రఫ్ ఉన్నీసా, తాహేర్ ఉన్నీసా, పార్వతమ్మలు పాల్గొన్నారు. అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు సుజాత, శ్రీరాం, లోకార్జున్, సుజాతలు పాల్గొన్నారు. మండల పరిధిలోని బుక్కాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో నూతన సంవత్సరం సందర్భంగా జిహెచ్‌ఎం రాజేంద్రకుమార్ 5కిలోల కేక్‌ను కట్ చేసి కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన సంవత్సరంలో చదువు పట్ల శ్రద్ధ వహించి ఉన్నత చదువుల్లో రాణించేందుకు ఇప్పటి నుండే ప్రతి విద్యార్థి కృషి చేయాలని జిహెచ్‌ఎం సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జీవన్ కుమార్, చిన్న మద్దిలేటి, స్వాములు, రమేష్ బాబు, ఎండి. రషీద్, ఇక్బాల్ అహ్మద్, వెంకటస్వామి, పిఇటి వినయ్ కుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రాథమిక పాఠశాలలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న ఉపాధ్యాయులు



బుక్కాపురం ఉన్నత పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న జిహెచ్‌ఎం

విద్యార్థులు ఆంగ్ల భాషలో రాణించాలి

మదనాపురం,జనవరి2,మనంన్యూస్ః ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులంతా ఆంగ్ల భాష నేర్చుకొని రాణించాలని టీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి వడ్డెరాములు అన్నారు. మంగళ వారం ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్‌రెడ్డి సహాకారంతో స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను సర్పంచు ఆవుల భాగ్యమ్మ, టీఆర్ఎస్ మండల నాయ కులు, ఎంపీటీసీ వెంకట్‌నారాయణ, రవీందర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు హనుమాన్‌రావు విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా చదువుకొని రాణించాలన్నారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో రాణించాలంటే మాతృభాషతో పాటు ఆంగ్ల భాషపై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులంతా మంచిగా చదువుకొని ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఆంగ్ల భాషపై పట్టుసాధించాలనే ఉద్దేశంతోనే ఎమ్మెల్యే తన సొంత నిధుల ద్వారా స్పోకేన్ ఇంగ్లీష్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రజాసేవలే పరిపా టిగా భావిస్తూ ఎమ్మెల్యే గతంలోను నిరుద్యోగ యువకులకు ఉచి త కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి శిక్షణను ఇప్పిం చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు సత్యంయాదవ్, జగదీష్, సాయులు, తిరుపత య్య నాయుడు, కురుమన్న, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసిన టీఆర్ఎస్ నాయకులు



నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఎకనామిక్స్

1. కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
1) 64 2) 87 3) 96 4) 101

2. జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగం లోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?
1) 120 2) 210
3) 246 4) 301

3. ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?
1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
3) 1, 2 4) పైవేవీ కావు

4. జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?
1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
3) ప్రధానమంత్రి
4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి

5. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?
1) సభ్యుల్లో 1/4 వంతు
2) సభ్యుల్లో 1/2
3) మొత్తం సభ్యులు
4) సభ్యుల్లో 10 వంతు

6. ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు

7. ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు

8. కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?
1) రూ.75 లక్షల వరకు
2) రూ.1 కోటి వరకు
3) రూ.3 వరకు
4) రూ.5 కోట్ల వరకు

9. జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?
1) ఎబీఎన్ కోడ్ 2) ఐఎస్‌బీఎన్ కోడ్
3) ఐపీసీ కోడ్ 4) హెచ్‌ఎస్‌ఎన్ కోడ్

10. జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?
1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్

11. జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో **Anti Profiteering** తో కలిగే ప్రయోజనం?
1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
4) పైవన్నీ

12. ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గించి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?
1) రిటర్న్ దాఖలు చేయడం
2) ఇన్‌వాయిస్ రూపొందించడం
3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
4) పైవేవీకావు

13. జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?
1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
3) ఎస్ఏడీ (Special Additional Duty of customs)
4) పైవేవీకావు

14. జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?
1) 2 2) 3 3) 4 4) 5

15. బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?
1) 1 శాతం 2) 2 శాతం
3) 3 శాతం 4) 4 శాతం

16. ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?
1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
3) ఎలెక్ట్రిసిటీ 4) పైవన్నీ

17. జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?
1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
3) మూడేళ్లు 4) రెండేళ్లు

18. జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?
1) 2014 - 15 2) 2015-16
3) 2016-17 4) 2017-18

19. జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?
1) 12 శాతం 2) 13 శాతం
3) 14 శాతం 4) 15 శాతం

20. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) ఫరీదీబాద్ 2) న్యూఢిల్లీ
3) గుర్గావ్ 4) ఆగ్రా

21. కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?
1) ధరల నియంత్రణ
2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ

22. వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?
1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
3) జీఎస్టీ కౌన్సిల్
4) జీఎస్పీ (GST Suvidha Provider)

23. జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?
1) 10404 2) 14404
3) 14440 4) 10444

24. జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?
1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్

25. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?
1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
3) ఆగ్రా 4) న్యూఢిల్లీ

26. జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?
1) 126 2) 266
3) 366 (12A) 4) 441 (2B)

27. కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?
1) సెజ్ వ్యవహారాలు
2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
3) 1, 2 4) పైవేవీకావు

28. ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్‌వాయిస్‌ల్లో హెచ్‌ఎస్ ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?
1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ

29. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?
1) 10 శాతం 2) 90 శాతం
3) 80 శాతం 4) 20 శాతం

30. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?
1) 20 శాతం 2) 30 శాతం
3) 40 శాతం 4) 50 శాతం

31. రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?
1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
3) ప్రాధాన్యతా డీలర్
4) హెచ్‌ఎస్‌ఎన్ డీలర్

32. జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?
1) బీఎన్ 2) యూఐఎన్
3) యూడీఐ 4) టీఏపీ

33. కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాట్?
1) 3 శాతం 2) 17 శాతం
3) 18 శాతం 4) 0.25 శాతం

34. వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?
1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
2) వినియోగదారుల సంక్షేమ నిధి
3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4;	2) 3;	3) 3;	4) 2;
5) 2;	6) 1;	7) 2;	8) 1;
9) 4;	10) 4;	11) 1;	12) 3;
13) 2;	14) 3;	15) 3;	16) 4;
17) 1;	18) 2;	19) 3;	20) 1;
21) 4;	22) 1;	23) 2;	24) 3;
25) 1;	26) 3;	27) 3;	28) 1;
29) 2;	30) 4;	31) 2;	32) 2;
33) 4;	34) 2.		

పర్యావరణం

1. ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
1) 2001-10 2) 2011-20
3) 2021-30 4) 1991 - 2000

2. 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
1) ఏప్రిల్ 22 2) మే 22
3) జూన్ 20 4) డిసెంబర్ 21

3. **Convention on Biological Diversity** అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
1) యునెస్కో 2) యూఎన్‌ఈపీ
3) 1, 2 4) ఏదీకాదు

4. భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?
1) పశ్చిమ కనుమలు
2) ఈశాన్య హిమాలయాలు
3) తూర్పు కనుమలు
4) అండమాన్ నికోబార్ దీవులు

5. **Conservation International** అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
1) మెక్సికో 2) నైరోబీ
3) లండన్ 4) వాషింగ్టన్

6. ప్రపంచంలోని 17 మెగా బయో డైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
1) శ్రీలంక 2) వెనెజువెలా
3) కొలంబియా 4) ఇండోనేసియా

7. భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?
1) 46 2) 48
3) 50 4) 52

8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 1993 2) 1994
3) 1995 4) 1996

9. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
1) చెన్నై 2) బెంగళూరు
3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్

10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ **(UNEP)** ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూఢిల్లీ
3) వాషింగ్టన్ 4) నైరోబీ

11. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
1) గిర్ అడవులు
2) వేనాడ్ అభయారణ్యం
3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ

12. రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?
1) ఎకోటైప్ 2) ఎకోటోన్
3) సిన్‌టైప్ 4) ఇకార్డ్

13. ఆవరణ వ్యవస్థ **(Eco system)** అనే పదాన్ని ప్రతిపాదించినవారు?
1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లెమెంట్స్

14. ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?
1) క్లెమెంట్స్ 2) క్రెబ్స్
3) హెకెల్ 4) ఓడం

15. ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?
1) జనాభా 2) జీవ మండలం
3) జీవ సమాజం 4) జీవగోళం

16. కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?
1) ఆకురాల్చే అడవి
2) వర్షాధార అడవి
3) గడ్డి నేల
4) టండ్రా

17. దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
1) గుజరాత్ 2) మహారాష్ట్ర
3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2 ;	2) 2;	3) 2;	4) 1;
5) 4;	6) 1;	7) 3;	8) 1;
9) 1;	10) 4;	11) 1;	12) 2;
13) 1;	14) 1;	15) 3;	16) 4;
17) 1.			

Which country won the South Asian Basketball Association?

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
1) HDFC Bank 2) Axis Bank
3) Oriental Bank of Commerce
4) Punjab National Bank
5) None of these

2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
1) Cambodia 2) Sri Lanka
3) Thailand 4) Myanmar
5) Nepal

3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
1) Bangalore 2) Jaipur
3) Hyderabad 4) Kochi
5) Chennai

4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
1) Amish Tripathi
2) Amitav Ghosh
3) Cyrus Mistry
4) Akhil Sharma
5) Chetan Bhagat

5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
1) Iran 2) Malaysia
3) Indonesia 4) Pakistan
5) Afghanistan

6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
1) Singapore 2) Thailand
3) South Korea 4) Japan
5) Philippines

7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
1) Xi Jinping 2) Jacob Zuma
3) Vladimir Putin
4) Narendra Modi
5) Michel Temer

8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
1) New Delhi 2) Mumbai
3) Agra 4) Ahmedabad
5) Jaipur

9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
1) Nepal 2) Sri Lanka
3) Myanmar 4) Bhutan
5) Cambodia

10. Liliane Bettencourt, the world's



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ అవేర్‌నెస్

wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
1) Germany 2) France
3) UK 4) USA
5) Italy

11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
1) Gold Coast 2) Perth
3) Sydney 4) Melbourne
5) Brisbane

12. Who is the author of the book "How India Sees the World-Kautilya to the 21st Century"?
1) Aparna Pande
2) Shyam Saran
3) Shivshankar Menon
4) Harsh V. Pant 5) Prashant Jha

13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
1) Brazil 2) Germany
3) Russia 4) South Africa
5) France

14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
1) Mexico 2) Belize
3) Honduras 4) Guatemala
5) El Salvador

15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
1) Kyrgyzstan 2) Armenia
3) Belarus 4) Azerbaijan
5) None of these

16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
1) England 2) Scotland
3) India 4) South Africa
5) Canada

17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
1) USA 2) UK
3) Australia 4) New Zealand
5) None of these

18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
1) Nepal 2) Bhutan
3) Bangladesh 4) India
5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice

Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice

The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

కాంపిటీటివ్ ఎగ్జామ్స్
ఇంగ్లీష్

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

Ex: People speak English all over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

The following four tenses cannot be changed into passive voice.

1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.

S V I.O. D.O.

Ex: They informed him the matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**

Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.)

→ **(Advice)**

Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds

I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

Previous & Practice Questions

1. Identify the active form of the sentence. ***(TET-2014)***
"She likes being admired".
1) She likes to admiring others
2) She likes admiring others
3) She likes people admiring her
4) She would like if she admired others.

2. Identify the passive form of the sentence. ***(AP TET-2015)***
Everyone in the village liked Rip.
1) Rip liked everyone in the village
2) Rip was liked by everyone in the village
3) Everyone liked Rip
4) Rip was being liked by every one in the village

3. Identify the correct passive sentence. ***(TS TET-2017)***
1) A nice house is had by them
2) I am not fitted by my shoes
3) A Greek goddess is resembled by Sriya
4) The furniture was broken up for firewood

4. Identify the correct passive voice for the following sentence.
(TSPSC Gurukulam - 2017)
All the ministers will see the PM off at the airport.
1) The PM will seen be off at the air port by all the ministers
2) The PM will be see off by all the ministers at the airport
3) The PM will be seen off by all the ministers at the airport
4) The PM will be saw off all the ministers at the airport

5. How did you break this glass without using any tool?
(TSPSC Gurukulam - 2017)
1) How did the glass be broken without using any tool?
2) How is this glass broken by you without using any tool?
3) How would be this glass broken without using any tool?
4) How was this glass broken by you without using any tool?

6. The matter will have to be dealt with urgently.
1) We have to dealt with the matter urgently
2) We had to deal with the matter urgently
3) We will have to deal with the matter urgently
4) We will have to dealt with the matter urgently

KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.

పీఆర్‌టీయు క్యాలెండర్ ఆవిష్కరణ



పీఆర్‌టీయు క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయు నాయకులు.

ఉప్పునుంతల, (మనంన్యూస్)జనవరి 2 : ఉప్పునుం తల మండలంలోని ఎంఆర్‌సి వద్ద ఎంఈఓ బాల్‌జంగయ్య గారి చేతుల మీదుగా పీఆర్‌టీయు 2018 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధానకా ర్యదర్శిలు విజయ్‌కుమార్; నర్సింహ్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షులు మల్లిఖార్జున్, రాష్ట్ర కార్యదర్శిలు పురుషోత్తం, వెంకటేశ్వర్‌రావు, జిల్లా అసోషియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు ఎం. శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు రాంచంద్రారెడ్డి, ఉపాధ్యాక్షురాలు సుమిత్రాబాయి. పి.సత్యానా రాయణ,కె.నర్సింహ్మారెడ్డి, ఎం.శివకుమార్ శ్రీనివాసమూర్తి, బసవయ్య, దశరథం, చాంద్‌పాశ, తదితరులుపాల్గొన్నారు.

టీపీయూఎస్ నూతన క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ, టీపీయుఎస్ నాయకులు

పెద్దమందడి,జనవరి 2,మనంన్యూస్: మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం 2018 నూతన క్యాలెండర్లను ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షులు వరప్రసాద్‌గౌడ్, విద్యాకమిటీ ఛైర్మన్ సేనాపతి ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు వరప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీ బకాయిలు నగదు రూపంలో చెల్లించాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై టీపీయూఎస్ నిరంతరం వారి సమస్యల పై పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిరాజాచారి, రవికుమార్, శ్రీనివాసులు, వెంకటస్వామి, భానుప్రకాష్, ప్రసన్నలక్ష్మి, రాణి, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదోడ్ల నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలి



మునగాలో మాట్లాడుతున్నా యంపిపి.

ఇటిక్యాల జనవరి 2 మనం న్యూస్: గ్రామాలల్లో స్వచ్ఛ భారత్ కింద నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదోడ్లను త్వరగా పూర్తి చేయాలి అని ఇటిక్యాల యంపిపి హనుమంతురెడ్డి ప్రజలకు సూచించారు. మండల పరిదిలోని మంగళవారం నాడు మునగాల గ్రామంలో పల్లె వికాస కార్యక్రమం యంపిడిఓ రామమహేశ్వరెడ్డి ఆద్యక్షతన నిర్వహించారు. ప్రత్యేకఅదికారిగా జిల్లా మత్స్యశాఖ అదికారి మధుసూదన్ హజరయ్యారు. గ్రామంలో అదికారులు పర్యటించి మరుగుదోడ్ల నిర్మాణాలను పరిశిలించారు. గ్రామపంచాయతి కార్యాలయంలో ప్రజలతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రప్రభుత్వాల సంయుక్త అద్వర్యంలో ప్రజలకు మరుగుదోడ్ల నిర్మాణాలకు 12వేల రూపాయలు చేల్లిస్తుందని ప్రతిఒక్కరు నిర్మించుకోని ఉపయోగించికుంటే పరిశరాలు పరిశుభ్రంగా ఉంటాయి అని ప్రజలకు వివరించారు. ఆయా శాఖల అదికారులు వారి ప్రగతి నివేదికలను చదివివినిపించారు ఈకార్యక్రమంలో సర్పంచు రామన్‌గౌడ్ వ్యవసాయ అదికారి ఆయూబ్ ఆయా శాఖల అదికారులు పాల్గోన్నారు.

హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలి

- ప్రతి శనివారం మొక్కలకు వాటరింగ్ డే
- జిల్లా కలెక్టర్ శ్రీదర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్రీదర్

నాగర్‌కర్నూల్ మనంప్రతినిధి, జనవరి 2, మనంన్యూస్: హరిత హరంలో నాటిన మొక్కలను సంరక్షించే కార్యక్రమంలో భాగంగా ప్రతిశనివారం మొక్కలకు నీరందించే వాటరింగ్ డేను నిర్వహించాలని జిల్లా క లెక్టర్ ఇ.శ్రీధర్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా అధికారులతో తెలంగాణకు హరితహరం, గణతంత్ర్య దినోత్సవ దినోత్సవ నిర్వాహణపై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హరితా హరంలో నాటిన మొక్కలను బ్రతికించడానికి ప్రతి శనివారం విధిగా నీరుపోసే మాస్ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో అన్ని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, పాఠశాలల స్థాయి విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రయివేట్ స ంస్థల ఆధ్వర్యంలో నాటిన మొక్కలకు నీరు అందించాలని తెలిపారు. ప్రతి అధికారి, ఉద్యోగి, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు మొక్కలకు నీరందించే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. వచ్చే వాన కాలంలో హరిత హరంలో 1.35 కోట్ల మొక్కలను నాటనున్నందున అందుకు అనుగుణంగా నర్సరీలలో 1.46 కోట్ల మొక్కలను విత్తడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వచ్చే వారం నిర్వహించే సమావేశంలో గ్రామం వారిగా రోజువారి ఎన్ని మొక్కలు నాటుతారో ప్రణాళికలు అందజేయాలని ఆదేశించారు. గొర్రెలకు ఆహరంగా ఉపయోగపడే తుమ్మ మొక్కలను 2.5 లక్షల మొక్కలను చెరువు గట్ల వెంట నాటడానికి ఇప్పడి నుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.

గణతంత్ర్స దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు

జనవరి 26న నిర్వహించే గణతంత్ర్య దినోత్సవానికి సంబంధిత శాఖలు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యంగా ఉద్యోగులకు అందించే ప్రశంస పత్రాల విషయంలో ఖచ్చి తంగా ప్రశంస పూర్వకంగా విధులు నిర్వహించిన వారికే సిఫారస్ చేయాలని సూచించారు. సిఫారస్ లేఖలు జనవరి 15 క ల్లా అందించాలని. ఆ తర్వాత పంపే లేఖలకు అధికారులు భాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రసంగానికి సంబంధించిన నివేధికలు, అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలపై ఒక పేజీకి మించకుండా ముఖ్యప్రణాళిక అధికారికి 7వ తేదిలోగా అందిచాలని అధికారులకు ఆదేశించారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ సురేందర్‌కరణ్, డిఆర్‌డిఓ సుధాకర్, డిఎఫ్ఓ జోజి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఆర్థిక సమస్యల పరిష్కారంపై టీమాస్ పోరాటం

- మాజీ నంద్యాల ఎమ్మెల్యే నర్సింహ్మారెడ్డి



కల్వకుర్తిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహ్మారెడ్డి

కల్వకుర్తి, జనవరి 2, మనంన్యూస్ : సామాజిక, ఆర్థిక, పౌర సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ఈనెల 26 వరకు గ్రామాల్లో సర్వేలు, కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు టీమాస్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు, మాజీ నంద్యాల ఎమ్మెల్యే నర్సింహ్మారెడ్డి తెలిపారు. కల్వకుర్తిలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా నూటికి 93 శాతం ఉన్న ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని, ప్రజాస్వామ్యాన్ని విస్మరిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వం సొంతమని తెలిపారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా పోరాడటంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారంకోసం టీమాస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నేటి నుంచి ఈనెల 10వ తేది వరకు గ్రామాల్లో సర్వేలు నిర్వహించడంతో పాటు, కమిటీలను ఏర్పాటు చే స్తూ సమస్యలపై అధ్యయనం చేయనున్నట్లు నర్సింహ్మారెడ్డి తెలిపారు. అనంతరం ఈనెల 11, 12 తేదీల్లో మండల తహాశీల్దార్, సంబందింత మండల అధికారుల దృష్టికి తీసుకుపోనున్నట్లు సంకాంత్రి సందర్భంగా సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహించి మహిళలను, యువతను ప్రోత్సహించేందుకు ఈనెల 16 నుంచి 20 వరకు అన్ని మండల కార్యాలయాల ముందు రీలే దీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 22న వేలాది మందితో కలెక్టరేట్ ముందు ధర్నాలు నిర్వహిస్తామని అన్నారు. 26న రాజ్యాంగ ప్రతిజ్ఞ అమలు చేయాలని ప్రతి మండల కేంద్రంలో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, యువకులు, మేదావులు, రైతులు, కూలీలు, విద్యార్థులు తదితరులు పాల్గొని టీమాస్ కార్యక్రమానికి సహకారం అందించాలని నర్సింహ్మారెడ్డి తెలిపారు. సమావేశంలో టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు వర్దం పర్వతాలు, ఆంజనేయులు, నాయకులు లక్ష్మణ్, బాల్‌రెడ్డి, కిశోర్, లక్పతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కలుషితమైన గ్రౌండ్ వాటర్ సమస్యను పరిష్కరించాలి

- పల్లె వికాసంలో అధికారులకు గ్రామస్తుల వినతి



ఉండవెల్లి, జనవరి 02, మనం. న్యూస్ : కలుషితమైన గ్రౌండ్ వాటర్ సమస్యను పరిష్కరించాలని మండల పరిధిలోని భైరాపురం గ్రామంలో మంగళవారం జరిగిన పల్లె వికాసంలో గ్రామస్తులు అధికారులను కోరారు. గతంలో జరిగిన పల్లె వికాసంలో కూడా ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. డ్రెయినేజీ కాల్వలు నిర్మించాలని తదితర ప్రధాన సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ప్రత్యేక అధికారి డాక్టర్ సునీత, ఎంపిడిఓ మల్లికార్జున్ తెలిపారు. డ్రెయినేజీ కాల్వల నిర్మాణానికి 50శాతం నిధులు గ్రామ పంచాయతీ కేటాయిస్తే.. మిగిలిన 50 శాతం నిధులు మంజూరు చేస్తామని గతంలో కలెక్టర్ తెలిపినట్లు అధికారులు సూచించారు. 50శాతం నిధులు భరించే స్తోమత గ్రామ పంచాయతీకి లేదని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని పాఠశాలలను, రేషన్ దుకాణాలను, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో భైరాపురం ముందు భాగాన ఉందని అధికారులు తెలిపారు. మొత్తం 295 వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరైతే 291 పూర్తి అయ్యాయని, మిగిలిన మరుగుదొడ్ల నిర్మాణం త్వరలోనే పూర్తి అవుతుందన్నారు. బహిరంగ మల విసర్జన లేని గ్రామంగా భైరాపురం నిలుస్తుందని ఎంపిడిఓ తెలిపారు. కార్యక్రమంలో ఎఓఆర్డీ రమణారావు, సర్పంచు మౌనిక రమణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

డాక్టరు పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

అచ్చంపేట, జనవరి 2, మనం న్యూస్ : అచ్చంపేట డివిజన్ పరిధిలోని మన్ననూర్ ఐటీడీఏ ద్వారా ఆదివాసులకు వైద్య సేవలు అందించుటకు రెండు డాక్టర్ పోస్టు ఖాలీలు ఉన్నాయని ఐటీడీఏ పీవో డాక్టర్ వెంకటయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పై రెండు పోస్టులో ఒకటి వోసీ జనరల్, ఒకటి ఎస్సీ మహిళకు కేటాయించామన్నారు. కాటాక్టు పద్దతిపై పనిచేయుటకు అర్హులైన ఎంబీబీఎస్ పూర్తి చేసిన వారు ధరఖాస్తు చేసుకోవాలని, వారు కూడ మండల మరి యు జిల్లావారై ఉండలని తెలిపారు. ఎంపి కైన వారికి గౌరవ వేతనం రూ. 40 వేలు ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. అర్హులైన వారు ఈ నెల 10 జనవరి 2018 సాయం త్రం 5 గంలలోపు మన్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలోధరాస్తు చేసుకోవాలని సూచించారు.

సీఎం కేసీఆర్‌కు మంత్రి లక్ష్మారెడ్డికి పాలాభిషేకం

జడ్చర్ల రూరల్ జనవరి 2,మనం న్యూస్‌: రైతులకు 24గంటల కరెంట్ ఇచ్చినందుకు జడ్చర్లమండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు కొడ్గల్ యాదయ్య ఆద్వర్యంలో కార్యకర్తలు సీఎం కేసీఆర్, మంత్రి లక్ష్మారెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24గంటల కరెంట్ ఇప్పటి వరకు ఎవ్వరూ ఇవ్వలేదని, సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అనవసరంగా ప్రతిపక్షాలు అభివృద్దిని ఓర్వలేకపోతున్నారన్నారని ఆయన ఆరోపించారు.


సీఎం కేసీఆర్,మంత్రి లక్ష్మారెడ్డిచిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

సారు మా ఊరుకు బస్సు నడిపించండి

ప్రైవేటు వాహనాలను అశ్రయిస్తున్న విద్యార్థులు

అచ్చంపేట, జనవరి 2, మనం న్యూస్: అచ్చంపేట నియోజకవర్గంలోని ఆయా మండలల్లో ఉన్న మారు మూల గ్రామలకు ఆర్‌టిసి బస్సులను నడిపించలని ప్రజలు కోరుచున్నారు. సకాలంలో ప్రవేటు వాహనాలు నడవక పోవడంతో విద్యార్దులు,ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోటుంన్నారు. ప్రతిరోజు మారుమూల పల్లేల నుండి పట్టణ ప్రాంతలకు విద్యార్థు లు చదువుకోనేందుకు వెల్లలంటే ప్రవేటు వాహనదారులకు రోజుకు 20రూ।। 30రూ।। వరకు ఖర్చు పేట్టిన సకాలంలో స్కూల్స్ కు వెల్లలేక పోతున్నమని విద్యార్థులు అవేదన వ్యక్తం చేస్తుంన్నారు. అమ్రాబాద్,పదర మండలలో ఉన్న వెంకటేశ్వర్ల బావి,తుర్కపల్లి, జంగంరెడిపల్లి,చెన్నంపల్లి,కోడోంపల్లి,జోత్యానాయక్‌తండ,మాదవానిపల్లి గ్రామలతో పాటు మరికోన్ని గ్రామలను ఆర్‌టిసి బస్సులు కనుమరుగైనావని ప్రస్తులు అరోపిస్తుంన్నారు. ఇప్పటికైనా అచ్చంపేట డిఫో నుండి ప్రతి గ్రామంమిదుగా బస్సులను నడిపించలని పలువురు కోరుచున్నారు.

తెలంగాణ ఇంటిపార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం

తిరుమలగిరి, జనవరి 02, మనం న్యూస్‌: ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన నిజాం నిరంకుశ పాలనను తలపిస్తోందని తెలంగాణ ఇంటిపార్టీ యాదాద్రి జిల్లా అద్యక్షులు యానాల నర్సింహరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హల్‌లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కేస్తూ, నిరసనలను నిలిపివేస్తూ అహంకారపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇలాంటి ప్రత్యేక పరిస్దితుల్లో సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ ప్రజలు ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు. నిరంకుశ వైఖరి కొనసాగిస్తున్న కేసిఆర్‌ను గద్దె దించాలంటే గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్దాయి వరకు సభలు సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అద్యక్షులు యస్‌కే చాంద్‌పాషా, మస్తాన్, కార్యదర్శి రమేష్, నర్సింహస్వామి, మహేష్, బుంగ ప్రశాంత్, యాకయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలుగు సాహిత్య సదస్సు

మహబూబ్‌నగర్ టౌన్ జనవరి 2, మనం న్యూస్‌: మహబూబ్‌నగర్ పట్టణంలో గల పిల్లల మర్రి రోడ్డులోని సాంఘీకసంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలోనేడు తెలుగు సాహిత్య సదస్సును నిర్వహించనున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు ,సత్యనారాయణరెడ్డి, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అమెరికా నుండి సుజనరంజని ఈ మ్యాగ్జైన్ ఈమాస పత్రిక సంపాదనకులు తాటిపాముల మృత్యాంజయుడుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. విశిష్ట అతిథులుగా డాక్టర్ పొద్దుటూరి ఎల్లారెడ్డి, డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ వస్తున్నట్లు ఆమెతెలిపారు. ఈ కార్యక్రమానికి ఆశక్తి గల కవులు, రచయితలు, పాల్గొనాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలి

మునగాల,జనవరి 02మనంన్యూస్ : ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్సీ,ఎస్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బండారు నాగరాజు మంగళవారం నాడు స్థానిక విలేకర్ల సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఎస్సీ, ఎస్టీలలో ఉన్నత చదువులు చదువుకొని నిరద్యో గులుగా లక్షల మంది ఉన్నారని వారందరికి ఉపాధి అవకాశాలు కల్పించుటకు బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ



చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఉపా ధ్యాక్షులుమిట్టగణుల శ్రీను, వీరబాబు, సతీష్, రమేష్,జగన్నాధం,ఆటో శ్రీను తదిత రులు పాల్గొన్నారు.

సీసీఎం సీనియర్ సభ్యులు మట్టోజు విశ్వనాధం మృతి

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస: భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నల్లగొండ మండలం ఆనంతారం గ్రామ సీనియర్ పార్టీ సభ్యులు మట్టోజు విశ్వనాధం మృతి తీరని లోటని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు దండెంపల్లిసత్తయ్య,

మండల కార్యదర్శి బొల్లు వసంత్ కుమార్‌లు అన్నారు.

మంగళవారం పట్టణంలో శ్రీరామ్ నగర్ కాలనీలో ఆయన ఇంట్లో విశ్వనాధం మృతదేహం పై ఎర్ర జెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ 1988 నుండి 91 వ రకు ఆనంతారం సిపిఎం గ్రామశాఖ కార్యదర్శిగా పనిచేశారని, మరణించేం త వరకు పార్టీ సానుభూతి పరునిగా కొనసాగారన్నారు.

ఉపాధి కోసం నల్లగొండకు వలసవచ్చి కార్పెంటర్‌గా పనిచేస్తూ స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు. మట్టోజు విశ్వనా ధం కుటుంబ సభ్యులకు పలువురు సానుభూతిని తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కుల పంపిణీ

చిన్నచింతకుంట జనవరి 2,మనం న్యూస్‌: చిన్నచింతకుంట మండల పరిదిలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంగళవారం అన్నసాగర్‌లో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నూతన సంవత్సరం సందర్భంగా మండలానికి చెందిన పార్టీ కార్యకర్తలతో, నాయకులతో ముచ్చటి ంచారు. అనంతరం ఆయనకు స్వీట్లు ఇచ్చి కొత్త సంవత్సర శుభాకాంక్షలు మండల పార్టీ అద్యక్షుడు హర్షవర్దన్‌రెడ్డి ఆయనకు తెలియజేశారు. లబ్దిదారులకు ప్రభుత్వం ఎల్లవేలలా అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజకీయ శిక్షణా తరగతులు జయప్రదం చేయండి


గోడపత్రికను రిలీజ్ చేస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

మునగాల,జనవరి 02 మనంన్యూస్ : ఈ నెల 6,7 తేదీలలో నాగార్జున సాగర్‌లో జరిగే రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చే యాలని టీఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో మున గాల ప్రభుత్వ హాస్పటల్ ఆవరణలో శిక్షణ తరగతుల గోడపత్రికను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భ ంగా మండల అధ్యక్షుడు పి లక్ష్మణ్ మాట్లా డుతూ మాదిగల ఉపకులాల వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాలలోనే ప్రవేశపెట్టి చట్టం చేయాలని,అదేవిదంగా డప్పు,చెప్పులు కొట్టే మాదిగలకు 2 వేల రూపాయిల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.సాగర్‌లో జరిగే మాదిగల రాజకీయ శిక్షణ తరగతులు అణగా రిన వర్గాలకు రాజ్యాధికారం సాధించే దిశగా పోరాట పటిమలు,సమకాలిన రాజకీయాలపై అవగాహన కల్పించుటకు ఈ శిక్షణ తరగతులు దోహదం చేస్తానని వారు అన్నారు.ఈ కార్య క్రమంలో యం సుందర్‌రావు,ఆర్ నాగయ్య, యం వెంకటేశ్వర్లు,యం శ్రీను,యస్ వాణి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్వీ అధ్యక్షుడు బాస్కర్ జన్మదిన వేడుకలు

తుర్కపల్లి, జనవరి 2 మనం న్యూస్:మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన టీఆర్ఎస్వీ అధ్యక్షుడు పానుగంటి బాస్కర్ యాదవ్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని పాఠశాలలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీటీసీ తళారి శ్రీనివాస్, కోఅప్షన్ మెంబర్ ఎండి యాకుబ్, ఆలయ మార్కెట్ కమిటి డైరెక్టర్ సత్యనారాయణ, నాయకులు కె.నర్సింహులు, వెంకటేశ్ యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


పాఠశాల విద్యార్థులు గ్రామం పేరు నిలబెట్టాలి

చిన్నచింతకుంట జనవరి 2, మనం న్యూస్‌: చిన్నచింతకుంట మండల పరిదిలోని పర్దిపురం గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సరం వేడుకలను మంగళవారం సర్పంచ్ తోట రాములు ఆద్వర్యంలో జరుపుకున్నారు. విద్యార్థులచే కేక్‌ను కట్ చేయించి కొత్తసంవత్సరంలో విద్యార్థులు భాగా కష్టపడి చదవాలని, గ్రామానికి పేరు తీసుకరావాలని విద్యార్థులకు తెలియజేశారు. అందుకు ఉపాద్యాయులు కూడా క్రమ శిక్షణతో మెలిగే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని, విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ద ఉంచి విద్యాబుద్దులు చెప్పాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుండి నీతి, నిజాయితీ అలపర్చుకుంటూ , పెద్దయ్యాక కూడా అదే విధంగా మెలుగుతారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాద్యాయులు విజయకృష్ణ, చైర్మన్ ఎర్రన్న, టీఆర్ఎస్ గ్రామ పార్టీ అద్యక్షుడు స్వామి, నారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పదివేల రూపాయిల ఆర్థిక సహాయం

నడిగూడెం,జనవరి 2 మనంన్యూస్ : సొసైటి బ్యాంకులుగా సభ్యులుగా ఉండి జీవన కాలంలో అనా రోగ్యంతో మృతి చెందిన బృందా వనపురం గ్రామా నికి చెందిన నోసిన హస్స్వ మ్మ కుటుంబసభ్యులకు మంగళవారం ఆర్థికంగా పది వేల రూపాయిల సగటున సొసైటీ చైర్మన్ దేవబత్తిని సురేష్ ప్రసాద్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ సభ్యులకు అన్ని విధాలుగా అండదండలుగా ఉంటామని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గోవర్ధన్, నాయకులు బీమయ్య, సతీష్, ప్రసాద్, బాబు,శ్రీనివాస్,నాగరాజు తదితరులు ఉన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న సింగిల్ విండో ఛైర్మన్ ప్రసాద్





అస్సాంపై తెలంగాణ విజయం

జాతీయ సీనియర్ కబడ్డీ



హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: 65వ జాతీయ సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ మహిళల జట్టు అస్సాంపై విజయం సాధించారు. మంగళవారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన మహిళల మ్యాచ్‌లో తెలంగాణ జట్టు 44-40 తేడాతో అస్సాం జట్టుపై విజయం సాధించింది. పురుషుల విభాగంలో ఆంధ్రప్రదేశ్ 44-43 తో ఛత్తీస్‌గఢ్‌ను ఓడించింది. ఇక్కడ జరిగిన మహిళల విభాగం మ్యాచ్‌లో తెలంగాణ అమ్మాయిలు ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. కానీ, ప్రత్యర్థి అమ్మాయిలు కూడా తామేంతక్కువ కాదన్నట్టు ఆడారు. ఈ రెండు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. దీంతో మ్యాచ్ అంత ఉత్కంఠంగా సాగింది. నువ్వా-నేనా అన్నట్టు జరిగిన ఈ మ్యాచ్‌లో చివరికి తెలంగాణ జట్టు నాలుగు పాయింట్ల తేడాతో 44-40 స్కోరుతో విజయం సాధించింది. ఈ విభాగం ఇతర మ్యాచ్‌లలో హర్యాణ 65-10తో పాండిచ్చేరిపై, ఉత్తర్‌ప్రదేశ్ 27-26తో వెస్ట్ బెంగాల్‌పై, కేరళ 17-13తో పంజాబ్‌పై, కర్ణాటక 20-19తో చండీగఢ్‌పై, హిమాచల్ ప్రదేశ్ 39-21తో ఢిల్లీపై, గుజరాత్ 35-11తో ఉత్తరాఖండ్‌పై, మధ్యప్రదేశ్ 54-27తో జార్ఖండ్‌పై గెలుపొందాయి.

పరుషుల విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు 44-43 పాయింట్ల తేడాతో చత్తీస్‌గఢ్‌ను ఓడించింది. ఈ మ్యాచ్ మొదటి నుంచే హోరాహోరీగా సాగింది. అయితే చివర్లో రెండో అర్ధ భాగం ముగిసే సమయానికి ఒక్క పాయింట్ ఆధిక్యం సాధించిన ఆంధ్రప్రదేశ్ జట్టు విజేతగా నిలిచింది. ఈ విభాగం ఇతర మ్యాచ్‌లలో మహారాష్ట్ర 68-20తో గుజరాత్‌ను, రాజస్థాన్ 45-43తో జార్ఖండ్‌ను, ఉత్తరాఖండ్ 51-23తో పంజాబ్‌ను, ఒడిషా 49-39తో అస్సాంను, రైల్వేస్ 45-15తో ఆంధ్రప్రదేశ్‌ను, హిమాచల్ ప్రదేశ్ 44-18తో బీఎస్ఎన్ఎల్‌ను, బిహార్ 39-27తో తమిళ్‌నాడును, గుజరాత్ 44-37తో పాండిచ్చేరిని, పంజాబ్ 60-15తో త్రిపూరను, బిహార్ 45-43తో చండీగఢ్‌ను, బీఎస్ఎన్ఎల్ 41-34తో మనీపూర్‌ను ఓడించాయి.

మెట్రో పక్కన చిరు వ్యాపారులకు అమ్ముకునే అవకాశం కల్పించాలి

సెట్విన్ చైర్మన్ హినాయత్ అలీ భాక్రీ



ఉప్పల్‌లోని హాకర్స్‌కు చిరు వ్యాపారం చేసే అవకాశం కల్పించాలని ఉప్పల్ డిసికి వినతి పత్రం అందజేసేందుకు వచ్చిన సెట్విన్ చైర్మన్ హినాయత్ అలీ భాక్రీ జీహెచ్ఎంసిలో కేక్‌ను కట్ చేస్తున్న దృశ్యం

ఉప్పల్ జోన్, జనవరి 2 (మనం న్యూస్) :- మెట్రో రోడ్లపైన గల హాకర్లకు పండ్లు, ఇతర వస్తువులను అమ్ముకునే వ్యాపారులకు కొద్దిమేర చోటు అవకాశం కల్పించాలని సెట్విన్ చైర్మన్ హినాయత్ అలీ భాక్రీ అన్నారు. ఇందులో భాగంగా ఉప్పల్‌కు చెందిన హాకర్స్ జీహెచ్ఎంసి కార్యాలయానికి వచ్చి సంబంధిత కమీషనర్‌కు వినతి పత్రం అందజేవారు. ఈ సందర్భంగా చైర్మన్ హినాయత్ అలీ భాక్రీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్రో స్టేషన్ ప్రారంభం కావడంతో సుమారు 8వేల మంది హాకర్స్‌లో సుమారు 6వేల మందికి ఉపాధిలేక రోడ్డున పడ్డారన్నారు. ప్రభుత్వం ,మెట్రో సంస్థ వారు దీర్ఘాంగా ఆలోచించి వారికి ఉపాధి కల్పించాలన్నారు. హాకర్స్‌కు మెట్రో స్టేషన్ ప్రక్కన గాని, రోడ్డుకు ఓ ప్రక్కగాని హాకర్స్‌ను చిన్న చిన్న వ్యాపారం చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాకర్స్ అధ్యక్షుడు అలీ భాకరీ, ఉప్పల్ కార్పొరేటర్ మేలక అనలా రెడ్డి, మహిలా అధ్యక్షురాలు రేహనా, సెక్రటరీ, నజీరీనా,,సిటీ ప్రెసిడేంట్ అక్రమ్,ప్రకాశ్, శివారెడ్డి, కృష్ణ, బషీర్, రాణి, డేవి, విజయ, తదితరులు పాల్గొన్నారు.



8 నుంచి సబ్‌జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్

బ్రౌచర్‌ను ఆవిష్కరించిన శాట్స్ చైర్మన్

హైదరాబాద్ క్రీడా ప్రతినిధి: 4వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ ఈ నెల(జనవరి) 8 నుంచి జరుగనుంది. ఈ చాంపియన్‌షిప్ బ్రౌచర్‌ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి మంగళవారం శాట్స్ కార్యలయంలో అవిష్కరించారు.

ఈ చాంపి యన్‌షిప్‌లో అండర్-10, 12, 14 బాలబాలికల విభాగాల్లో పోటీలు జరుగుతాయి. ఈ పోటీల్లో వివిధ విభాగాల నుంచి దాదాపు 300 క్రీడాకారులు పాల్గొంటున్నారని నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వరయంలో ఈ పోటీలను హైదరాబాద్ డిస్ట్రిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్నారు. గచ్చిబౌలిలోని జీఎమ్‌సీ బాలయోగి స్టేడియంలో జనవరి 8 నుంచి 9 వరకు ఈ పోటీలు జరుగుతాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ కె. రంగారావు, గౌరవ కార్యదర్శి బి. చంద్రశేఖర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ రాజేశ్ కుమార్, నిర్వహణ కార్యదర్శి కే.ఎం. చిష్టి, గౌరవ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్యూర్ మ్యాజిక్ డ్యూస్

హైదరాబాద్: బ్రిటానియా ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఇప్పుడు సూపర్ ప్రీమియం, రుచికర ప్యూర్ మ్యాజిక్ డ్యూస్ బిస్కెట్లను అద్భుతపూర్వ ఉత్పత్తి మోడల్‌లో విడుదల చేసింది. ప్యూర్ మ్యాజిక్ డ్యూస్ బ్రిడ్జ్ ఉత్పత్తులకు బ్రిటానియా పాదార్పణ చేయగా, అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఇదో విభాగంగా ఉంది. ఈ ఉత్పత్తి నలుపు, కరకరలాడే బిస్కెట్ కాగా, పై భాగంలో చాకోలెట్ ఉంటుంది. దీనితో వినియోగదారుల రుచికి అపురూపమైన అనుభవాన్ని అందిస్తుంది. ప్యూర్ మ్యాజిక్ డ్యూస్ ఆవిష్కారాలను ముందుకు తోడ్కొని వెళ్లేందుకు, ఉన్నత ఉత్పత్తి అనుభవాన్ని అందించేందుకు మరి యు మొత్తం మీద ఆహార కంపెనీగా మారేందుకు సంస్థ నిబద్ధతకు సాక్ష్యంగా నిలుస్తుంది. బ్రిటానియా గత ఎనిమిది సంవత్సరాలకు పైగా బిస్కట్ల విభాగంలో ఎటువంటి వాస్తవిక ఆవిష్కరణలను చేపట్టలేదు.

ఆంధ్రప్రదేశ్ 201 ఆలౌట్

గుజరాత్ 71/1 ● కూచ్ బెహర్ క్రికెట్ టోర్నీ

విజయనగరం: కూచ్‌బెహర్ ట్రోఫీ అండర్-19 క్రికెట్ టోర్నీలో గుజరాత్‌తో ఆరంభమైన మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 201 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ తొలి రోజు ఆట ముగిసే సమయానికి 71/1 పరుగులు చేసింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ ఓపెనర్లు వంశీ క్రిష్ణ, కె. మహీప్ కుమార్‌లు శుభారంభాన్నే అందించారు. వీరు తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించారు. అనంతరం దూకుడుగా ఆడుతున్న ఆంధ్ర కెప్టెన్ మహీప్ కుమార్ 19 బంతుల్లో 5 ఫోర్లతో 26 పరుగులు చేసి ఔటయ్యాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన సీ.హెచ్. జోష్ (1), హర్షవర్ధన్ (0), మహ్మద్ అన్వర్ రజా (6)లు తక్కువ స్కోరుకే పెవిలియన్ బాట పట్టారు. దీంతో ఆంధ్ర 79 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. ఒక వైపు వికెట్లు పడుతున్నా, మరోవైపు ఓపెనర్ వంశీ క్రిష్ణ మాత్రం దాటిగా ఆడాడు. ఈక్రమంలోనే ఇతను 72 బంతుల్లో అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. మరోవెపు గుజరాత్ బౌలర్లు వరుస క్రమంలో వికెట్లు తీస్తూపోయారు. అయితే చివర్లో కీలక ఇన్నింగ్స్ ఆడుతున్న వంశీ క్రిష్ణ 141 బంతుల్లో 17 ఫోర్లతో 95 పరుగులు చేసి ఏడోవ వికెట్‌గా వెనుదిరిగాడు. మరోవైపు వేగంగా ఆడిన మునీష్ వర్మ 22 బంతుల్లో 2 సిక్సలు, ఒక ఫోర్‌తో 27 పరుగులు చేసి ఔటయ్యాడు. అనంతరం ప్రత్యర్థి బౌలర్ల దాటికి తర్వాతి బ్యాట్స్‌మెన్ ఎక్కువ పరుగులు చేయలేక పోయారు. దీంతో ఆంధ్రప్రదేశ్ 55.3 ఓవర్లలో 201 పరుగులకు ఆలౌటై పోయింది. గుజరాత్ బౌలర్లలో అకాశ్ పాండే, కే.ఆర్. పటేల్ చెరో మూడు వికెట్లు పడగొట్టారు, ఎస్.ఎస్. సూర్యల్ రెండు వికెట్లు తీశాడు.

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన గజరాత్ ఓపెనర్లు నిలకడగా ఆడారు. వీరు మొదటి వికెట్‌కు 68 పరుగులు జోడించారు. అనంతరం హెట్ (36) ఔటయ్యాడు. అయితే తొలి రోజు ఆట ముగిసే సమయానికి గుజరాత్ 32 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 71 పరుగులు చేసింది. ఎమ్.ఎ. ఉమ్రిగర్ (32 బ్యాటింగ్), వీ.డి. షా (2 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. ఆంధ్ర బౌలర్ ఎస్. ఆశీశ్ ఒక వికెట్ తీశాడు.

ఎమ్మెల్యేలను కలిసి మండల నాయకులు



ఎమ్మెల్యేతో మండల కాంగ్రెస్ నాయకులు

నడిగూడెం,జనవరి 02 మనంన్యూస్ : హుజుర్‌నగర్‌లో జరిగిన కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనంలో కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతికి నడిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు కలిసి మాటా డారు.మండల కేంద్రానికి నిధులు కేటాయించాలని ఆమెను కోరా రు.మండల అభివృద్ధికి కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు దేవబ త్తిని వెంకటనర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన వెంట ఉపాధ్యా క్షులు దున్నా శ్రీను,వైస్ ఎంపిపి గుండు పద్మ,శ్రీను,సింగిల్ విండో చైర్మన్ సురేష్ ప్రసాద్,పురుషోత్తం,ఆదిమళ్ల సురేష్, శ్రీనివాసరెడ్డి, లింగరాజు,కత్తి విజయ్,గులాం,పాపయ్య,సుధీర్ తదితరులు ఉన్నారు.

స్పెషల్ ఫండ్ నిధులు గ్రామపంచాయితీలకే చెందాలి



వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్‌లు

కోదాడరూరల్,జనవరి 02 మనంన్యూస్ :తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ సూర్యాపేట జిల్లా అభివృద్ధి కార్యక్రమాలకై సందర్శనానికి వచ్చినప్పుడుసియం ప్రత్యేక నిధుల నుంచి గ్రామపంచా యితీలకు 15 లక్షలు,తండాలకు 10 లక్షలు,అభివృద్ధికై నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చి జీవో నెంబర్ 834/2017 ద్వారా స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులుమంజూరు చేశారు.నేటికి అట్టి నిధులు గ్రామపంచాయితీలకు రాకపోవటం వలన అభివృద్ధి కుంటుపడిందని,జిల్లా కలెక్టర్ సురేం ద్రమోహన్‌కు మంగళవారం నాడు కోదాడ,అనంతగిరిమండలాల, సర్ప ంచ్‌లు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ స్పెషల్ ఫండ్ నిధులు పంచాయితీల తీర్మానం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేయాలని,లేని యెడల అవి దుర్వినియోగం అయి అభి వృద్ధి కుంటుపడతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సంపెట రవి,సుశీల బెంజిమెన్,వి సరోజని,ఎ సైది,పి మరి యమ్మ,బి త్రివేణి,జి పంతుల్ నాయక్,నట్టు సత్యవతి,పి ఉమ,యస్ రవి,పి శ్రీని వాస్‌రావు,జె సుందర్‌రావు,పి పుల్లారెడ్డి,యస్ కోటయ్య,యన్ పద్మ,సివి రామన్,పి భవాని,పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

పవర్‌లూమ్ వర్కర్స్ కూలీల రేట్లు పెంచాలి

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్:పవర్‌లూమ్ వర్కర్స్ కూలీల రేట్లు పెంచాలని పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షు లుపెండెం రాములు అన్నారు. మంగళవారం పవర్‌లూమ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ హలీమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెండెం రాములు, దండెంపల్లి సత్తయ్య మాట్లాడుతూ డిసెంబర్ 31 నాటికి కూలిరేట్ల గడువు ముగుస్తుందన్నారు. జాయింట్ సమావేశంలో చర్చలు ఫలించనందున జనవరి 15వ తేది తర్వాత కూడ సమస్యలు పరిష్కా రం కాకపోతే సమ్మె బాట పడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ కార్యదర్శులు నాగరాజు, యోగనందం, నాయకులు గంజి గిరి, సతీష్‌కుమార్, వెంకటేశం, ఎస్‌కె ఇక్బాల్, నాగయ్య పాల్గొన్నారు.

4 మాసాల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

❒ ఆర్‌డబ్ల్యూస్ కాంట్రాక్టు కార్మికులను మిషన్ భగీరథ పథకంలోనికి మార్చి ఉద్యోగాలు ఇవ్వాలి

❒ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్:ఆర్‌డబ్ల్యూస్ కాంట్రాక్టు కార్మికులను మిషన్ భగీరథ పథకంలోనికి మార్చి ఉద్యో గాలు ఇవ్వాలని, 4 మాసాల వేతనాలు వెంట నే విడుదల చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపా. ధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. మంగళ వారం నల్లగొండ జిల్లాలో పంచాయతీరాజ్ విభాగములోని ఆర్‌డబ్ల్యూస్ పరిధిలో గత 15 సంవత్సరాల నుండి గ్రామాల్లో నీటి సరఫరా విభాగంలో ప్రజలకు ఫ్లోరైడ్ విముక్తికై చేపట్టిన ప్రభుత్వ పథకంలో వెయ్యి మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. తక్కువ వేతనాలతో చాలా కాలం నుండి పనిచేస్తూ పిఎఫ్, ఇతర సౌకర్యాలు కలిగి ఉన్న కాంట్రాక్టు కార్మికులను తొలగించడాన్ని ఆపాలని ఆర్‌డబ్ల్యూస్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్‌డబ్ల్యూస్, ఎస్‌ఈ లను కోరుతూ వారికి వినతిప్రతం అందజే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 15 సంవత్సరాల నుండి కాంట్రాక్టు కార్మికులను రెగ్యూలర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్న సమయంలో వివిద ప్లాంట్లను మూసి వేయడం వలన కార్మికులు వీధిన పడే అవ కాశం ఉందని, వారి ఉపాధిని కాపాడుటకు ప్రభుత్వం చేపట్టిన మిషన్ భగీరథ పథకములోకి తీసుకొని వారి ఉపాధిని కల్పించాలన్నారు. ప్రస్తుతం 4 మా సాల వేతనాలు 2 కోట్ల రూపాయలు విడుదల చేసి ఆదుకోవాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.సైదులు, జిల్లా కార్యదర్శి జంజిరాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, మురళి, సంజీవరెడ్డి, అంజయ్య, అశోక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రామజ్యోతి కమిటీల శిక్షణ తరగతులు



సమావేశంలో మాట్లాడుతున్న రిసోర్స్‌పర్సన్స్

మునగాల,(జగన్నాథపురం)జనవరి 02 మనంన్యూస్ :మునగాల మండల వ్యాప్తంగా గత 20 రోజుల నుండి మండలంలోని 17 గ్రామపంచాయితీలలో గ్రామజ్యోతి కమిటీలకు డిసెంబర్ 11-2017 నుండి జనవరి 02-2018 వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. చివరగా మంగళవారం నాడు జగన్నాథపురం గ్రామ పంచాయి తీలోగ్రామజ్యోతి క మిటీలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వ హించినారు.జిల్లా రిసోర్స్‌పర్సన్ (టిఓటి) అలేటి లక్ష్మీ నారాయణ, జి మురళిక్రిష్ణ మాట్లా డుతూ మండల వ్యాప్తంగా ఉన్నం టువంటి అన్ని గ్రామాల గ్రామ జ్యోతి కమిటీలకు పారి శుద్ధ్యం, ఆరోగ్యం, పౌష్టికాహారం,నీటి విని యోగం,నగదు రహిత లావాదేవీలపై అవగా హన కల్పించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన,మరియు హరితహారము, గ్రామాభి వృద్ధిపై కమిటీలకు శిక్ష ణలు ఇచ్చినట్లు వారు తెలిపారు.ఇట్టి శిక్షణలకు ఆయా గ్రామాల గ్రామజ్యోతి కమిటీ సభ్యులు, సర్పంచ్‌లు, యంపిటిసిలు,వార్డు మెంబర్లు, స్వచ్చంద సంస్థ,సాక్షారభారతి కోర్డినేటర్లు, ఆయా శాఖల అధికారులు,సహాయ సహకా రాలతో ఇట్టి శిక్షణా కార్యక్రమం విజయవం తంగా ముగిసిందని వారు తెలిపారు. మంగళ వారం నాడు నిర్వహించిన జగన్నా దపురం శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఎస్‌కె ఖాజాబి పాల్గొన్ని మాట్లాడుతూ గ్రామజ్యోతి కమిటీలకు శిక్షణ ఇవ్వటం వలన గ్రామము అభివృద్ధి కార్యక్రమాలకు దోహదం చేస్తాయని వారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి ఆదినారాయణ,యస్‌కె సైదా, గౌస్,పరుశురాములు,లక్ష్మయ్య,భాగ్యలక్ష్మీ,వెంక న్న,నీల వేణి,వార్డు సభ్యులు, జానిమియా, పద్మ,మల్లయ్య మరియు గ్రామజ్యోతి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నడిగూడెం,జనవరి 02 మనంన్యూస్ : తెలంగాణ పిఆర్‌టియు నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం యంఆర్‌సి భవనంలో పిఆర్‌టియు క్యాలెండర్,డైరిని ఎంఇఓ సలీమ్‌షరీఫ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు యండి ఖలీల్,అహ్మద్,జిల్లా ఉపా ధ్యాక్షులు బత్తిని శ్రీనివాస్,మండల ప్రధానకార్యదర్శి కె గోపిరెడ్డి, పిఆర్ టియు నాయకులు ధనమూర్తి,నాగేశ్వరరావు,మహిళా ఉపాధ్యాయులు సంధ్యారాణి, హెచ్‌యం శివకుమారి,పురుషోత్తమ్ రెడ్డి,రమా నాయక్,శ్రీధర్‌రెడ్డి,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెపల్లెకు రైతు అధ్యయన యాత్రలు

నల్లగొండ టౌన్, జనవరి 2 మనం న్యూస్:రైతాంగం విషయంలో ప్రభు త్వం వహిస్తున్న నిర్లక్ష్య విధానాలను ఎత్తి చూపుతూ రైతాంగ సమస్యలపై త్వ రలో రైతు అధ్యయన యాత్రలు నిర్వహించనున్నట్లు తెలంగాణ జేఏసీ స్టీరింగ్ కమిటి దర్శార్జున్, ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం జేఏసీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతాంగ సమస్యలపై సమగ్ర అధ్యయనం చేసి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతామన్నారు. యాత్రను రైతు లు, ప్రజలు విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కన్వీనర్ గోపాల్‌రెడ్డి, కోకన్వీనర్లు శ్రీనివాస్,సైదులు,సురేందర్, అంజయ్య, పాపిరెడ్డి, శంకర్, బుచ్చిరెడ్డి, వీరానాయక్, పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

డప్పు, చెప్పు కుట్టే వారికి రూ. 2వేలు పించన్ ఇవ్వాలి



సభ్యత్వ నమోదును నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మద్దిరాల, జనవరి02మనం న్యూస్: మండల కేంద్రంలో డప్పు, చెప్పు కుట్టే లబ్దిదారులకు రూ. 2వేల పించన్ ఇవ్వాలని టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దంతాల వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చెప్పు, డప్పు పెన్షన్ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటయ్య, పాల్వాయి సుజాత, మాతంగా మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ గ్రామ నూతన కమిటీ ఎన్నిక

రామన్నపేట, జనవరి 2 మనంన్యూస్: మండలంలోని నిదాన్‌పల్లి గ్రామంలో టీడీపీ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నీల యాదయ్య మాట్లాడుతూ కార్యకర్తలంతా పార్టీ పునర్నిర్మాణం కోసం శక్తివంచన లేకుండ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షునిగా అగు మల్లయ్య, ఉపా ధ్యక్షులుగా వర్కాల లింగయ్య, కార్యదర్శిగా చెల్ల రమేష్, కోశాధికారిగా ధర్మయ్య, సభ్యులుగా పర్వతాలు, సోములు, కోటయ్య, లతీఫ్, సుజాత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

విప్లవ రచయితల సంఘం

26వ మహాసభలను జయప్రదం చేద్దాం

- బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని ఓడిద్దాం
- మానవ చైతన్యాన్ని ఉన్నతీకరించే నూతన సమాజాన్ని నిర్మించుకుందాం
- ప్రొఫెసర్ హరగోపాల్



విలేకర్లతో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

మహబూబ్‌నగర్ మనం ప్రతినిధి, జనవరి 2,మనం న్యూస్‌: బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని వ్యతిరేకిద్దాం, నూతన సమాజాన్ని నిర్మించుకుందామని ప్రొపేసర్ హరగోపాల్ అన్నారు. విప్లవ రచయితల సంఘం ఆద్వర్యంలో 26వ మహాసభలను విజయవంతం చేయాలని మంగళవారం నాడు ఆ సంఘం ఆద్వర్యంలో టీఎన్‌జీవోస్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాకుళ రైతాంగ పోరాటం నుంచి విరసం ఆవిర్భవించిందని, రచయితలారా మీ రెటువైపు అనే విప్లవ విద్యార్థుల ప్రశ్నను స్వీకరించిన రచయితలు దేశవ్యాప్తంగా సాగుతున్న ప్రజాపోరాటాలను సాంస్కృతిక రంగంలో ప్రచారం చేయడానికి విప్లవ రచయిత సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రచయితలు ప్రజాపక్షం వహించాలనే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తిని, భూస్వామ్య బ్రాహ్మణీయ ఆధిపత్య శక్తులకు వ్యతిరేకంగా ఈ దేశంలో సాగిన దిక్కార వారసత్వాన్ని పుణికిపుచ్చుకుంటూ విప్లవ మార్గాన్ని ఎంచుకున్నారన్నారు. సాహిత్య కళలు, ప్రజా జీవితాన్ని ఉన్నతీకరించే సాధనం కావాలని గత నలభై ఎనిమిదేళ్లుగా విరసం కృషి చేస్తుందన్నారు. శ్రీశ్రీ కుటుంబరావు, చెరబండరాజు, అబ్రహాం, ఎంటీఖాన్, కేవీఆర్, త్రిపురనేని మధుసూదనరావు, చలసాని ప్రసాద్‌లాంటి తిఒలి తరం విప్లవ రచయితలు భూస్వామ్య బ్రాహ్మణీయ సంస్కృతిని, మనుధర్మ భావజాలాన్ని , సామ్రాజ్యవాద మార్కెట్ సంస్కృతీ రాజకీయాలను వ్యతిరేకిస్తూ ఈ దేశ ప్రజల పోరాట మార్గాన్ని జీవితమంతా సాహితీకరించారన్నారు. విప్లవ దృక్పథంతో పాట, కథ, వచన కవిత్వం, నవల, సాహిత్య విమర్శ , వ్యాసం, నాటకం, ప్రసంగం తదితర ప్రక్రియలను సరికొత్తగా తీర్చిదిద్దారు. ఈ వారసత్వాన్ని సముజ్వలంగా కొనసాగిస్తూ విరసం ఇప్పటికి 25మహాసభలు జరుపుకొని 26వ మహాసభను పాలమూరు జిల్లాలో తలపెట్టడం జరిగిందన్నారు. మహబూబ్‌నగర్ అంటే వలస గుర్తుకొస్తుందని, దేశంలోని మహా నిర్మాణాల కింద ఒలికిన పాలమూరు లేబర్ నెత్తురూ చెమటా గుర్తుకు వస్తుందని, బాల్యంతో సహా ధ్వంసమైపోతున్న జీవితమంతా గుర్తుకు వస్తుందన్నారు. ఏరంచులోనల్లమల కొండల్లోని చెంచుల అమాయకపు జీవితేచ్ఛ కనిపిస్తుందన్నారు . చెంచులతో సహా పాలమూరు ప్రజల తరతరాల పోరాటతత్వం స్ఫురణకు వస్తుందని, భూస్వామ్యానికి, సంస్థానాధీశుల ఆగడాలకు నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఎగరేసిన దిక్కార పతాకాల రెపరెపలు కనిపిస్తాయన్నారు. తెలంగాణ రైతాంగ సాయుద పోరాట కాలం నుంచి తొలి విడత తెలంగాణ రాష్ట్ర ప్రజా పోరాటాలు, నక్సల్బరీని స్వాగతించిన సాహసోపేతమైన త్యాగాలు కూడా గుర్తుకు వస్తాయని ఆయన ఆరోపించారు. గతంలాంటి వర్తమానంలో అనునిత్యం జీవన్మరణ పెనుగులాట మహబూబ్‌నగర్‌కు అనివార్యమవుతున్నదని, చైతన్య వంతమైన విస్తృత ప్రజా కార్యక్షేత్రాన్ని మహబూబ్‌నగర్ నిత్యం నిర్మించుకుంటున్నదని, అన్ని రకాలుగా కోల్పోయిన వాటిని పునస్సమీకరించుకుంటుందన్నారు. సాహిత్యం, కళలు, సకల మేథో రంగాలను ప్రజాస్వామీకరించేందుకు విప్లవీకరించేందుకు అలవిగాని ఆరాటం, అనుభవిస్తున్నదని ఒక సుదీర్ఘ ప్రయాణం మహబూబ్‌నగర్ సొంతం అన్నారు. అంతర్జాతీయ పెట్టుబడి ప్రయోజనాలు, పాలకుల దళారీ ప్రయోజనాలు బ్రాహ్మణీయ భావజాలం, కుల వ్యవస్థ గుండెయాగా ఉన్న హిందుత్వ, పార్లమెంటరీ రాజకీయాల్లోని మెజారిటీ వాదం అన్ని కలిసి ఇవాళ మంతం ఇలా తయారైందన్నారు. పాలకవర్గం దీన్ని తన ప్రయోజనాల కోసం వాడుకుంటున్నదని, సారాంశంలో ఇది బ్రాహ్మణీయ హిందూ ఫాసిజంగా పని చేస్తుందన్నారు. దేశంలోని ముస్లింలకు, దళితులకు ఆదివాసులకు, బలహీన వర్గాలకు, మహిళలకు తీవ్ర ప్రమాదంగా మారింది. మన సమాజంలో తరతరాలుగా మత భావజాలానికి వ్యతిరేకంగా సాగిన ప్రత్యామ్నాయ భావనలనుదెబ్బతీస్తున్నదన్నారు. భిన్నాభిప్రాయాలు ప్రకటించేవాళ్లను నిర్మూలిస్తుందని , నరేంద్రదబోల్కర్, గోవింద పన్సారే, కల్బుర్గిలాంటి వాళ్లను మతతత్వం భరించలేకపోయింది. తాజాగా ప్రముఖ పాత్రికేయురాలు, రచయిత గౌరీలంకేష్‌ను ఫాసిస్టు శక్తులు హత్య చేశాయన్నారు. చార్వాకుల నుండి బ్రాహ్మణేతర ప్రజాస్వామిక సంప్రదాయాలను, సహజీవన సంస్కృతిని ప్రతిపాదిస్తూ ఎందరో ముందుకు వచ్చారని, వేమన, నారాయణగుఉ, పెరియర్, పూలే, సావిత్రీబాయిపూలే, అంబేద్కర్ ఇటీవలే అమరుడైన సీవీ దాకా ఒక గొప్ప వొరవడిని అందించారన్నారు. అయితే దేశవ్యాప్తంగా అనేక రూపాల్లో జరిగిన సంఘర్షణలు, ప్రజాపోరాటాల నేపథ్యంలో తయారైన భారత రాజ్యాంగంలోని లౌకిక విలువలను కూడా ఇవాళ ఫాసిజం దెబ్బతీస్తుందని, మనుషుల సహజీవనాన్ని దెబ్బతీసి వైరుద్యాలను సృష్టిస్తున్నదని, పుట్టుకతో వచ్చిన మతం ప్రాతిపదిక మీద ప్రజలను పాలకవర్గం విభజిసోతందని, ఒకరి మీదకి ఒకరికి ఉసిగొల్పి మతతత్వాన్ని పెంచుతున్నదని, ఏ మతమైనా వ్యక్తిగత విషయంగా ఉండాల్సిందేగాని సమాజికంగా మారడానికి వీల్లేదనే లౌకికతత్వాన్ని ఎవరూ ఉల్లంఘించడానికి వీల్లేదు. ఈ తరుణంలో విప్లవ రచయితల సంఘం జనవరి 13,14తేదీల్లో జరిగే మహాసభలకు ఈ అంశాన్ని కేంద్రంగా తీసుకుందని, తన దృక్పథంలో బ్రాహ్మణీయ హిందూ ఫాసిజాన్ని మరోసారి మన మహబూబ్‌నగర్‌లో విశ్లేషించబోతోందని, మనమంతా ఈ ప్రయత్నానికి అండగా ఉందాం, సహకరిద్దామని, ప్రజాస్వామిక, ఆలోచనలు విస్తరించడానికి విరసం చేస్తున్న ప్రయత్నం మనందరిదరిగా భావిద్దామని ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాలమూరు అద్యాయన వేదిక కన్వీనర్ రాఘువాచారి, టీజేఏసీ జిల్లా చైర్మన్ రాజేందర్‌రెడ్డి, టీఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌ఎం. ఖలీల్, ప్రొపేసర్ చక్రధర్‌రావు, యాదగిరి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఐనోల్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

అచ్చంపేట,జనవరి 2, మనం న్యూస్ : అచ్చంపేట మండల పరిధిలోని ఐనోలు గామ్రంలో ఈ నెల 8నుండి తాలుక స్థాయి క్రికేట్ టోర్ని నిర్వహించడం జరుగుతుందని నిర్వహకులు ప్రకాష్,కిరణ్, వంశీనాయక్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రికేట్ క్రీడకారులు ఈ క్రింది ఫోన్ నెం. 8501940670, 9666703094, 8096866806 లను సంప్రదించగలరని కోరారు. ఈ టోర్నిల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి అచ్చంపేట పాళశీతలీకరణ చైర్మెన్ సీఎంరెడ్డి, నగదు, రూ. 10 వేలు, రెండవ బహుమతిని దాత ప్రకాష్ నాయక్‌లు అందజేస్తారన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఎంవి రామన్ పాఠశాల విద్యార్థిని



విద్యార్థిని సువర్ణరాణి

అమరచింత,జనవరి 2,మనంన్యూస్‌: ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులకు సంయుక్తంగా నిర్వహించిన ఇండియన్ టాలెంట్ పరీక్ష విభాగంలో అమరచింత పట్టణానికి చెందిన విద్యార్థినీ సువర్ణరాణి జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకును సాధించి రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికైంది. అమరచింత మహిపాల్, అరుణ ధంపతుల కుమార్తె సువర్ణరాణి ఆత్మకూరు పట్టణంలో ఎంవి రామన్ టెక్నోస్కూల్‌లో 4వ తరగతి చదువుతుంది. గత మూడు నెలల క్రితం నిర్వహించిన ఇండియన్ టాలెంట్ పరీక్ష సైన్స్ విభాగంలో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి మార్చిలో జరిగే రాష్ట్ర స్థాయి పరీక్షలకు విద్యార్థినీ హాజరవుతుంది. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినీని పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్‌గౌడ్, ప్రిన్సిపాల్ శ్రీధర్, వీపీలు శామొలిరాయ్, సుమిత్ర, ఉపాధ్యాయులు రఘుతో పాటు పలువురు ఉపాధ్యాయులు, పట్టణ ప్రజలు అభినందించారు.

సర్వే సరే మరి డబుల్ రోడ్డు?



ఇరువైపుల ఇరుకుగా వెళ్తున్న బస్సులు

వీపనగండ్ల, జనవరి 2, మనంన్యూస్‌: తూంకుంట నుండి గోవర్ధనగిరి గ్రామం వరకు అవస్థితలు ఉన్నటువంటి బీటీ రోడ్డు గత సంవత్సరంన్నర కిందట 3 నుండి 4 కిలో మీటర్ల గోవర్ధనగిరి నుండి పల్లెబుర్జు వరకు వేయడం జరిగింది. మిగితా మూడు కిలో మీటర్లు వేయకపోవడంతో మండల కేంద్రానికి వచ్చే ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొంటూ తప్పని పరిస్థితిలో మండలంలో తహశీల్దార్, బ్యాంకు ఉండడం వల్ల ఆనేక సమస్యలకు తప్పని పరిస్థితుల్లో మండలంలోని గ్రామ ప్రజలు రావడం జరుగుతుంది. మంత్రి జూపల్లి కృష్ణారావు గతంలో సొంత మండలం అయిన ఏ ఒక్క రోజు కూడా రోడ్డు పరిస్థితిని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇరువైపుల 12ఫీట్ల వెడల్పుతో రోడ్డు ఉండడం వల్ల గ్రామంలో ఇరువైపుల వచ్చే బస్సులు, వాహనాలు నానా ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేటి వరకు ఏ ఒక్క అధికారి, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. గత రెండు నెలల కిందట డబుల్ రోడ్డు రహాదారి మంజూరైందని సర్వేయర్లు వచ్చి సర్వే చేయడం కూడా జరిగింది. కాని హోటళ్లలో, చెట్ల కింద డబుల్ రోడ్డు రావడం లేదని మాటలు వినిపిస్తున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. కాబట్టి పంచాయతిశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇప్పటికైన డబుల్ రోడ్డు నిర్మాణాన్ని ఏర్పాటు చేసి గ్రామ ప్రజలను, ఇతర గ్రామాల ప్రజలకు ప్రమాదాలు జరగకుండా చుడాలని గ్రామస్తులు కోరుతున్నారు.